News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :67 | ఖమ్మం | గురువారం, ఏప్రిల్ 24, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఆన్ లైన్ ద్వారా ఉగ్రవాదుల రిక్రూట్ మెంట్స్

లష్కర్ ఈ తోయిబా షాడో గ్రూపే ది రెసిస్టెన్స్ ఫ్రంట్

- 2019లో ఉనికిలోకి వచ్చిన టీఆర్ఎఫ్
- పాక్ నుంచి కశ్మీర్ కు మాదక ద్రవ్యాలు, ఆయుధాల రవాణాలోనూ ఈ సంస్థది కీలక పాత్ర
- కాశ్మీర్ ప్రజలను భారత్ కు వ్యతిరేకంగా పనిచేసేలా సోషల్ మీడియాలో ప్రచారం



ఢిల్లీ: దక్షిణ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లోని బైసరన్ అనే రహదారిపై సమీపంలో పర్యాటకులపై నిన్న జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించగా, అనేక మంది గాయపడిన విషయం తెలిసిందే. ఈ దాడికి పాల్పడింది ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్) అని కేంద్ర వర్గాలు తెలిపాయి. ప్రముఖ ఉగ్రవాద సంస్థ లష్కర్ ఈ తోయిబా షాడో గ్రూపే ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్?) అని తెలుస్తోంది. ఈ గ్రూపు 2019లో కార్యకలాపాలను ప్రారంభించింది. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా కాశ్మీర్ యువతను ఆకర్షించడం, వారికి భారత్ పట్ల వ్యతిరేక భావన కలిగించి తమ ఉగ్రవాద సంస్థలో చేర్చుకోవడంలో కీలకగా వ్యవహరిస్తోంది. జనవరి 2023లో చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం కింద టిఆర్ఎఫ్‌ను "ఉగ్రవాద సంస్థ"గా కేంద్ర హెూం శాఖ ప్రకటించింది, ఉగ్రవాద కార్యకలాపాలు, ఉగ్రవాదుల నియామకం, ఉగ్రవాదుల చొరబాటు, పాకిస్తాన్ నుంచి జమ్మూ కాశ్మీర్‌లోకి ఆయుధాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రచారం కోసం ఈ సంస్థ పనిచేస్తున్నట్టుగా గుర్తించింది. టిఆర్ఎఫ్ కాశ్మీర్‌లోని జర్నలిస్టులకు బెదిరింపులు జారీ చేసిన

వివరాలు 2లో..



## సీనియర్లకు పెద్ద పీట

2017 నుంచి పార్టీలో ఉన్న వాళ్లే పార్టీ కమిటీలకు

- జిల్లాకు ఇద్దరు పరిశీలకుల నియామకం
- మండలాధ్యక్షుడి ఎంపికకు ఐదుగురి పేర్లు
- బ్లాక్ కాంగ్రెస్ కు మూడు పేర్లు పీసీసీకి పంపాలె
- మీటింగ్ కు లేట్ వచ్చినోళ్ల పదవులు కట్
- మీటింగ్ కు రాని వాకిటి శ్రీహరి, మరో ఐదుగురు
- పరిశీలకుల పదవుల నుంచి తొలగించిన మీనాక్షి

వివరాలు 2లో..

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో ఇవాళ గాంధీభవన్ లో పీసీసీ అబ్జార్వర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 70 మంది అబ్జార్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారి పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు పడింది.2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జార్వర్లను నియమిస్తున్నట్టు మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం

## హైడ్రా లోగో మారింది.. కొత్త లోగో ఇదే..!




హైడ్రా లోగో మారింది. హైదరాబాద్‌డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ లోగోను తెలంగాణ ప్రభుత్వం మార్చింది. వాటర్ వర్క్స్ సూచించేలా కొత్త లోగోను రూపొందించారు. గతంలో గ్రాన్డియర్ లుక్ లో పాత లోగోఉంది. హైడ్రకార్యాలయం.. వాహనాలు, సిబ్బంది యూనిఫాంపై

వివరాలు 2లో..

## కేటీఆర్ గూండా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు..

హుజూరాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ప్రణవ్ బాబు



బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆ పార్టీ ఎమ్మెల్యే.. హుజూరాబాద్? ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమాలకు.. అరాచకాలకు పాల్పడుతున్నారని హుజూరాబాద్ కాంగ్రెస్ ఇన్ చార్జ్ ప్రణవ్ బాబు తెలిపారు. ఎమ్మెల్యే గూండా గిరి చేస్తూ వ్యాపారస్తులను బెదిరించి... డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

వివరాలు 2లో..



## ఇది సీమాంతర కుట్రే

- జమ్మూకశ్మీర్ అభివృద్ధిని సహించలేకే ఉగ్రదాడి
- హంతకుల భరతం పడతాం... సూత్రధారులను దోషులుగా నిలబెడతాం
- ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ స్పష్టీకరణ
- సింధూ జలాల ఒప్పందం అమలు తక్షణమే నిలిపివేత
- అటారీ వద్ద చెక్‌పోస్టు మూసివేత
- పాక్ జాతీయులు భారత్‌ను వీడి వెళ్లాలని ఆదేశం
- పహల్గాంలో ప్రాణాలు కోల్పోయిన 26 మంది పేర్లతో జాబితా విడుదల
- మృతుల్లో ఇద్దరు ఆంధ్రప్రదేశ్ వాసులు
- జమ్మూకశ్మీర్ నుంచి వెళ్లిపోతున్న పర్యాటకులు
- ముష్కరులను కఠినంగా శిక్షిస్తామన్న అమిత్ షా


దిల్లీ: జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడిని భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఈ నరమేధానికి పాల్పడిన ముష్కరులను శిక్షించడంతో పాటు వారిని ఎగదోస్తున్న శక్తులనూ బాధ్యులుగా నిలబెడతామంటూ పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని వీడే వరకూ ఆ దేశం పట్ల కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. దౌత్య సంబంధాల స్థాయినీ తగ్గించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం దిల్లీలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్)ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సరిహద్దుల్లో భద్రతా బలగాలను అప్రమత్తం చేసింది. పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ పలు దేశాలు భారత్‌కు సంఘీభావం ప్రకటించాయి. ఉగ్రవాద నిర్మూలన కృషిలో అండగా నిలుస్తామని తెలిపాయి. మంగళవారం నాటి ఘటనలో మృతి చెందిన 26 మంది పేర్లను

వివరాలు 2లో..

## పహల్గాం దాడికి త్వరలోనే గట్టి జవాబు ఇస్తాం

- ఉగ్రవాదులకు రక్షణ మంత్రి గట్టి జవాబు
- దాడికి పాల్పడిన వారికి, వెనకుండి నడిపించిన వారికీ గట్టి సమాధానం ఇస్తామని వ్యాఖ్య
- ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం ఉపేక్షించదని స్పష్టీకరణ

వివరాలు 2లో..



## దివ్యాంగుడైన ట్రైనర్ తో నేలపై కూర్చొని మాట్లాడిన మంత్రి నాదెండ్ల మనోహర్



- ఏలూరు జిల్లా బుట్టాయిగూడెంలో మంత్రి నాదెండ్ల పర్యటన
- గిరిజన వెదురు హస్తకళల శిక్షణ, తయారీ, ప్రదర్శన కేంద్రం ప్రారంభం
- స్థానికులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్న మంత్రి నాదెండ్ల

వివరాలు 2లో..

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రభుత్వ యంత్రాంగం సహకరించింది

- ఏప్రిల్ 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- సభా స్థలిని పరిశీలించిన కేటీఆర్, భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడి
- ప్రభుత్వ విద్యుత్‌పై నమ్మకం లేదని, 200 జనరేటర్లు ఏర్పాటు చేస్తున్నామన్న కేటీఆర్
- సభలో కాంగ్రెస్, బీజేపీలపై కేసీఆర్ ప్రసంగిస్తారని వెల్లడి
- పహల్గాం ఉగ్రదాడి మృతులకు బీఆర్ఎస్ నేతల నివాళి



బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటి వరకు సహకరించిందని, సభ ముగిసే వరకు ఇదే సహకారం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. ఇది ప్రభుత్వ వ్యతిరేక పోరాట సభ కాదని, కేవలం పార్టీ

వివరాలు 2లో..

## కేసీఆర్ చెప్పిన మాట వినలేదని వీఆర్వోలను తీసేశారు

సూర్యాపేట జిల్లాలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు

వివరాలు 2లో..



## ఖరీఫ్‌కు ఉత్తరాంధ్రకు నీరు అందించడమే లక్ష్యం



- ఉత్తరాంధ్రకు ఖరీఫ్ నాటికి గోదావరి జలాలు అందించడమే లక్ష్యమని నిమ్మల వెల్లడి
- పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు 8 ప్యాకేజీలుగా వేగవంతం
- రూ.1200 కోట్లతో పనులు... జూన్ కల్లా పూర్తి చేసేందుకు ప్రయత్నాలు

వివరాలు 2లో..

# సీనియర్లకే పెద్ద పీట

ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జార్వర్లకు మీనాక్షి నటరాజన్ సూచించారు.
పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే ముందుకు పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.

**గుజరాత్ మోడల్ గా సంస్థాగత నిర్మాణం**

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గుజరాత్ మోడల్ గా చేపట్టాలని అధినాయకత్వం నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని అన్నారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.
దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలని అన్నారు.

# మండే ఎండలపై వాతావరణ శాఖ వార్నింగ్

తెలంగాణ రాష్ట్రంలో రెండు రోజుల పాటు ( ఏప్రిల్? 24, 25) భారీ ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో ఐఎండీ అధికారులు రెడ్? అలెర్ట్? జారీ చేశారు. రాష్ట్రంలో రోజు రోజుకు ఎండల తీవ్రత భారీగా పెరుగుతుంది. ఇక, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. .
ఆదిలాబాద్, కోమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలకు రెడ్ అలెర్ట్ హెచ్చరికలు జారీ అయ్యాయి. దీంతో రెడ్ అలెర్ట్ ఉన్న జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా టెంపరేచర్స్
నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇక సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాలకు తప్ప మిగిలిన అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. రాత్రిపూట కూడా వాతావరణం వేడిగా ఉండే అవకాశం ఉందని తెలియజేశారు
రెడ్ అలెర్ట్ జారీ చేసిన తొమ్మిది జిల్లాలకు మినహా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ హెచ్చరికలు జారీ చేసింది ఐఎండీ.
పెరుగుతున్న రాత్రి పూట ఉష్ణోగ్రతలతో తీవ్ర ఉక్కపోత నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర వడ గాల్పుల ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఇక, వడ దెబ్బ ప్రభావంతో మరణాలు మరింతగా పెరిగే ఛాన్స్ ఉంది అని హెచ్చరించారు. కాబట్టి అవసరం ఉంటేనే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లాలని వాతావరణ శాఖ అధికారులు సూచనలు జారీ చేశారు.

# ఆన్ లైన్ ద్వారా ఉగ్రవాదుల రిక్రూట్ మెంట్స్

- మొదటి పేజి తరువాయి
కొన్ని నెలల తర్వాత కేంద్ర హోంశాఖ ఈ సంస్థను నిషేధించింది.

**దాడి వెనుక సైఫుల్లా కసూరి!**

పహల్గాం దాడికి పాల్పడింది తామేనని టీఆర్ఎఫ్? ప్రకటించినప్పటికీ దాని వెనుక ఉన్నది మాత్రం లష్కర్ ఈ తోయిబా అని తెలుస్తోంది. లష్కార్ ఈ తోయిబా కమాండర్ సైఫుల్లా కసూరి ఈ దాడికి వ్యూహ రచన చేసినట్టు తెలుస్తోంది. భారత సైన్యం దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. పాకిస్తానీ జాతీయుడైన సైఫుల్లా కసూరి లష్కర్ ఈ తోయిబాలో కీలక మైన వ్యక్తిగా గుర్తింపు ఉంది.
ఈయన స్వస్థలం పాకిస్తాన్. ఖలీద్ అనే మారుపేరుతో పిలువబడే సైఫుల్లా ఈ దారుణానికి కుట్రపన్నినట్లు తెలుస్తోంది. సైఫుల్లా కసూరి ఎల్ ఇటీ గ్రూప్ వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్ సారథ్యంలో కమాండర్ గా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.

# పహల్గాం దాడికి త్వరలోనే గట్టి జవాబు ఇస్తాం

- మొదటి పేజి తరువాయి
జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులు, పౌరులే లక్ష్యంగా జరిగిన అత్యంత హేయమైన ఉగ్రదాడిపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ దాడిలో పలువురు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, దాడికి పాల్పడిన ఉగ్రవాదులను, వారి వెనకుండి నడిపించిన సూత్రధారులను విడిచిపెట్టబోమని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఉగ్రవాదం పట్ల భారత్ ఏమాత్రం సహించబోదని ఆయన స్పష్టం చేశారు. దాడి ఘటన అనంతరం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్రివిధ దళాధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌తో సమావేశమయ్యారు.

# ఇది సీమాంతర కుట్రే

- మొదటి పేజి తరువాయి
వెల్లడిస్తూ అధికారులు జాబితా విడుదల చేశారు. ఉగ్రదాడి నేపథ్యంలో జమ్మూకశ్మీర్ నుంచి పర్యాటకులు స్వస్థలాలకు తిరిగి వెళ్తున్నారు. కశ్మీర్‌కు వచ్చేందుకు హోటళ్లు, రైళ్లు, విమాన టికెట్లను రిజర్వు చేసుకున్న వాళ్లు వాటిని రద్దు చేస్తున్నారు. పహల్గాంలోని ఘటనా స్థలాన్ని పరిశీలించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా...బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనగర్‌కు తరలించిన మృతదేహాలకు నివాళులర్పించారు.

**రెండు గంటలకు పైగా భేటీ**

ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) బుధవారం సాయంత్రం దిల్లీలోని లోక్‌నాయక్ మార్గ్‌లో ఉన్న ప్రధాని నివాసంలో సమావేశమైంది. రెండున్నర గంటలకు పైగా కొనసాగిన భేటీలో హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్‌తో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, సీనియర్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీసీఎస్ భేటీలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పాల్గొనాల్సి ఉంది. ఉగ్రదాడి ఘటన తెలిసిన వెంటనే తన అమెరికా పర్యటనను అర్థంతరంగా ముగించుకుని ఆమె దిల్లీకి బయలుదేరారు. మార్గమధ్యంలోనే ఉండడంతో భేటీకి హాజరుకాలేకపోయారు. హోంమంత్రి అమిత్ షా పహల్గాం ఘటనను ప్రధాని మోదీకి వివరించారు. తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. అంతకుముందు...సౌదీ అరేబియా పర్యటనను కుదించుకొని దిల్లీ చేరుకున్న ప్రధాని మోదీ విమానాశ్రయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ ఆ భేటీలో పాల్గొన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపిన ప్రాంతంలో భద్రతాధికారులతో మాట్లాడుతున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**అమిత్ షా పరామర్శ**

బుధవారం ఉదయం శ్రీనగర్‌లోని పోలీస్ కంట్రోల్ రూమ్‌కు తీసుకువచ్చిన 26 మంది మృతదేహాలపై హోంమంత్రి అమిత్ షా పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. హంతకులను కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. ఆ తర్వాత హెలికాప్టర్‌లో బైసరన్‌కు చేరుకున్న అమిత్ షా... ఉగ్రదాడి జరిగిన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బుధవారం సాయంత్రం అనంతనాగ్‌కు వెళ్లి అక్కడ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఉన్నారు.

**రూ.10లక్షల పరిహారం**

ఉగ్రదాడిలో ఆప్తులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు జమ్మూకశ్మీర్ ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. తీవ్రంగా గాయపడిన వారికి రూ.2లక్షల చొప్పున, స్వల్పంగా గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున నగదు సహాయం చేయనున్నట్లు వెల్లడించింది.

**పాక్ గగనతలంలోకి వెళ్లకుండా...**

సౌదీ అరేబియా పర్యటనను కుదించుకుని ప్రధాని మోదీ దిల్లీ వస్తోన్న సమయంలో ఆయన ప్రయాణిస్తోన్న విమానం పాక్ గగనతలంలోకి వెళ్లకుండా మరో మార్గంలో ప్రయాణించింది. ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్‌లో ఉన్న దృశ్యాల ద్వారా ఈ విషయం తెలిసింది. సౌదీ అరేబియాకు వెళ్లే సమయంలో ప్రధాని మోదీ ప్రయాణించిన ఎయిర్‌ఫోర్స్ బోయింగ్ 777-300 విమానం పాకిస్థాన్ గగనతలం మీదుగానే రియాద్ చేరుకుంది. అయితే, దాడి నేపథ్యంలో పాకిస్థాన్ నుంచి ముప్పు ఉండొచ్చన్న నిఘా వర్గాల సమాచారం నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా తిరుగు ప్రయాణానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని ఉపయోగించారు. ప్రధాని విమానం అరేబియా సముద్రం మీదుగా గుజరాత్ గగనతలంలోకి ప్రవేశించి అక్కడి నుంచి దిల్లీకి చేరుకుంది.

**ఆచూకీ చెబితే రూ.20 లక్షలు**

ముష్కరుల ఆచూకీ తెలిపిన వారికి రూ.20 లక్షల బహుమతి ఇస్తామని జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్ పోలీసులు ప్రకటించారు. 'ఈ పిరికిపంద చర్యలో పాల్గొన్న ఉగ్రవాదుల్ని బంధించడానికి, లేదా మట్టుబెట్టడానికి ఉపయోగపడే సమాచారం ఇచ్చేవారికి ఈ రివార్డు అందుతుందని 'ఎక్స్'లో తెలిపారు. ఆచూకీ చెప్పినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

**ముష్కరుల కోసం వేట..**

ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవడానికి బధ్రద్రతా దళాలు వేటను ముమ్మరం చేశాయి. బుధవారం భారత్‌లో ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్న ముష్కరులను సైన్యం గుర్తించింది. ఎన్‌కౌంటర్ మొదలైనట్లు వెల్లడించింది. ఉగ్రవాదులు సర్జీవన్ అనే ప్రదేశం నుంచి దేశంలోకి ప్రవేశిస్తుండగా ఇది మొదలైంది. ఇద్దరు ముష్కరులను మట్టుబెట్టినట్లు ఆర్మీ వెల్లడించింది. భారీగా మందుగుండు సామగ్రి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది.

**సీసీఎస్ నిర్ణయాలు**

సీమాంతర ఉగ్రవాదానికి ముగింపు పలికే వరకూ పాక్‌తో సింధూనదీ జలాల ఒప్పందం నిలిపివేత.
ఇరుదేశాల మధ్యనున్న అటారీ సరిహద్దు మూసివేత.
భారత్, పాకిస్థాన్‌లలోని ఇరుదేశాల హైకమిషన్ కార్యాలయాల్లో సిబ్బంది సంఖ్య 55 నుంచి 30కి తగ్గింపు.
భారత్‌లోని పాకిస్థాన్ దౌత్య కార్యాలయాల్లో పనిచేస్తోన్న ఆ దేశ సైనిక సిబ్బంది, అధికారులను అవాంఛిత వ్యక్తులుగా ప్రకటిస్తూ నిర్ణయం. దేశం వీడి వెళ్లేందుకు వారం గడువు విధింపు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రభుత్వ యంత్రాంగం సహకరించింది

- మొదటి పేజి తరువాయి
వార్షికోత్సవాన్ని శాంతియుతంగా జరుపుకుంటున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఏప్రిల్ 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించ తలపెట్టిన రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. పార్టీ నేతలతో కలిసి సభాస్థలిని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ అస్థిత్వాన్ని కేసీఆర్ హిమాలయాల స్థాయికి తీసుకెళ్లారని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారు గులాబీ జెండా వైపే చూస్తున్నారని, బీఆర్ఎస్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని కేటీఆర్ అన్నారు. వరంగల్ గడ్డపై బీఆర్ఎస్ గతంలో అనేక విజయవంతమైన సభలు నిర్వహించిందని, ఇప్పుడు పార్టీ వార్షికోత్సవ సభకు కూడా ఇదే వేదిక కావడం సంతోషంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. సభకు లక్షలాదిగా ప్రజలు తరలివస్తారని అంచనా వేస్తున్నామని,
సుమారు 40 వేల వాహనాలకు సరిపడా పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. వేసవి దృష్ట్యా 10 లక్షల మంచి నీటి బాటిళ్లు, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతామని, వైద్య సేవలకు గాను 100 వైద్య బృందాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుత విద్యుత్ సరఫరాపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియడం లేదని అన్నారు. ప్రభుత్వ విద్యుత్‌పై నమ్మకం లేనందున, సభా కార్యక్రమాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్తగా 200 జనరేటర్లను ఏర్పాటు చేసుకుంటున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ అతిపెద్ద బహిరంగ సభగా నిలిచిపోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూసేందుకు, ఆయన ప్రసంగాన్ని వినేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, ముఖ్యంగా రైతులు ఎడ్లబండ్లపై కూడా సభకు తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఈ సభ వేదికగా కేసీఆర్... కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరును, బీజేపీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తారని చెప్పారు. ఏప్రిల్ 27న రాష్ట్రంలోని 12,796 గ్రామ పంచాయతీలలో పార్టీ జెండా ఆవిష్కరించి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## దివ్యాంగుడైన ట్రైనర్ తో నేలపై కూర్చొని మాట్లాడిన మంత్రి నాదెండ్ల మనోహర్

:ఏజెన్సీ ప్రాంత గిరిజనుల నైపుణ్యానికి, ఆర్థిక స్వావలంబనకు బాటలు వేస్తూ ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం పులి రాముడు గూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరిజన వెదురు హస్తకళల శిక్షణ, తయారీ, ప్రదర్శన కేంద్రాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు ప్రారంభించారు. మంత్రి నాదెండ్ల స్థానికులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడమే కాకుండా, పలు అభివృద్ధి కార్యక్రమాలపై హామీ ఇచ్చారు.

**నేలపై కూర్చుని ఆప్యాయంగా పలకరింపు**

శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం, మంత్రి నాదెండ్ల మనోహర్ అక్కడి శిక్షకుడు, దివ్యాంగుడైన మారయ్యతో ప్రత్యేకంగా మాట్లాడారు. మారయ్య నేలపై కూర్చొని ఉండటాన్ని గమనించిన మంత్రి, తాను కూడా నేలపైనే కూర్చుని శిక్షణా కార్యక్రమం, కేంద్రం పనితీరు గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ, "ఈ కేంద్రంలో మూడు నెలల పాటు వెదురు హస్తకళలపై శిక్షణ ఇస్తాం. ఐటీడీఏ సహకారంతో శిక్షణకు అవసరమైన పరికరాలు అందిస్తున్నాం. ఏడాదికి నాలుగు బ్యాచ్‌లలో, ఒక్కో బ్యాచ్‌లో 200 మంది గిరిజన యువతకు శిక్షణ ఇస్తాం" అని వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి యూనిట్లు స్థాపించుకునేందుకు బ్యాంకుల ద్వారా రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకు రుణాలు అందించే ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. తాము తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని మారయ్య మంత్రిని కోరగా, తక్షణమే చర్యలు తీసుకుంటానని మంత్రి మనోహర్ హామీ ఇచ్చారు.

**గిరిజన ఉత్పత్తులకు జాతీయ స్థాయి గుర్తింపు**

అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో పండే పంటలకు, హస్తకళల ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. "గిరిజన ప్రాంతాల్లో అపారమైన సహజ వనరులు, సారవంతమైన భూములు ఉన్నాయి. కానీ, ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర లభించక గిరిజనులు నష్టపోతున్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు గిరిజన సహకార సంస్థ (జిసిసి) ను బలోపేతం చేస్తాం" అని అన్నారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి మనోహర్ స్పష్టం చేశారు.

**స్థానిక సమస్యలపై తక్షణ స్పందన**

ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సమస్య ఉందని చెప్పగా, గురువారం నుంచే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఐటీడీఏ పీఓను మంత్రి ఆదేశించారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా, మే 1వ తేదీ నుంచి బస్సు సర్వీసు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రోడ్ల సమస్యను ఏడాదిలోగా పరిష్కరిస్తామని తెలిపారు. వైద్య సేవలపై ఫిర్యాదు చేయగా, ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటలకల్లా ఓపీ పూర్తి చేయాలని, మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

## ఖరీఫ్‌కు ఉత్తరాంధ్రకు నీరు అందించడమే లక్ష్యం

పోలవరం ప్రాజెక్టు పనులు, ముఖ్యంగా ఎడమ ప్రధాన కాలువ నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, ఈ ఖరీఫ్ నాటికి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. కాకినాడ జిల్లాలో జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంత్రి నిమ్మల రామానాయుడు, ఇంజనీర్-ఇన్-చీఫ్ వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తితో కలిసి తొండంగి మండలం బెండపూడి, శంఖవరం మండలం అన్నవరం వద్ద నిర్మిస్తున్న పంపా ఆక్విడెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎడమ కాలువ పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నామని తెలిపారు.
"ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చంద్రబాబు పోలవరం ఎడమ కాలువను సందర్శించి, జూన్ 25 కల్లా మొదటి దశ పనులు పూర్తి చేసి ఉత్తరాంధ్రకు నీరిస్తామని హామీ ఇచ్చారు. ఆ మాట నిలబెట్టుకునేందుకు తక్షణమే రూ.1200 కోట్లు మంజూరు చేసి, టెండర్లు ఖరారు చేసి పనులు ప్రారంభించాం" అని మంత్రి వివరించారు. ఎడమ కాలువ పనులను మొత్తం 8 ప్యాకేజీలుగా విభజించి
ఏకకాలంలో పనులు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొన్నిచోట్ల పనులు క్లిష్టంగా ఉన్నాయని, ముఖ్యంగా పంపా ఆక్విడెక్ట్ వద్ద ఇటీవల వరకు నీరు నిలిచి ఉండటం, ఇప్పుడు నీటిని తోడి లోతుగా ఫౌండేషన్ పనులు (సుమారు 100 అడుగుల లోతు) చేయాల్సి రావడం సవాలుగా ఉందని అన్నారు. పోలవరం ప్రధాన డ్యామ్ పనుల పురోగతి గురించి మాట్లాడుతూ, డయాఫ్రం వాల్ నిర్మాణం వేగంగా జరుగుతోందని, ఏప్రిల్ 20 నాటికి 200 మీటర్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ఇప్పటికే రెండు కట్టర్లు పనిచేస్తుండగా, ఈ నెలాఖరుకు మూడో కట్టర్ రానుందని చెప్పారు. డిసెంబర్ 2025 నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. మొత్తం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే సాంకేతిక అంశాలు అనుకూలిస్తే 2027 జూన్ నాటికి, అంటే గోదావరి పుష్కరాల సమయానికి పూర్తి చేసే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి నిమ్మల తెలిపారు.

## పహల్గాం దాడికి త్వరలోనే గట్టి జవాబు ఇస్తాం

- మొదటి పేజి తరువాయి
అనంతరం ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి చర్యలకు పాల్పడిన వారికి సమీప భవిష్యత్తులోనే గట్టి సమాధానం చెబుతాం" అని హెచ్చరించారు. "దాడి చేసిన వారిని పట్టుకోవడమే కాదు, ఈ కుట్ర వెనుక తెరచాటున దాగి ఉన్న వారిని కూడా వదిలిపెట్టం. దాడి చేసిన వారిని, వారి వెనుక ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుంటాం" అని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై పోరులో భారత్ ఐక్యంగా ఉందని, ఉగ్రవాదం పట్ల తమది 'జీరో టాలరెన్స్' విధానమని రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. అవసరమైన, తగిన ప్రతిచర్య తీసుకుంటామని ఆయన తెలిపారు. భారత్ ఒక ప్రాచీన దేశమని, ఉగ్రవాదానికి భయపడదని అన్నారు.

## హైడ్రా లోగో మారింది.. కొత్త లోగో ఇదే..!

- మొదటి పేజి తరువాయి
కొత్త లోగో ఉంటుందని హైడ్రా అధికారులు తెలిపారు. హెచ్ అక్షరంపై నీటి బొట్టుతో హైడ్రా లోగో రూపకల్పనచేశారు. ప్రస్తుతం ఈ కొత్త లోగోనే హైడ్రా తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) అకౌంట్ హ్యాండిల్ కు డీపీగా ఉపయోగించింది. హైదరాబాద్ నగరంలోని ప్రజలను విపత్తుల నుంచి రక్షించేందుకు, ప్రభుత్వ ఆస్తుల రక్షణ, నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్ర సంస్థగా హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

## కేటీఆర్ గూండా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు..

- మొదటి పేజి తరువాయి
ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గ్రానైట్ వ్యాపారి నుంచి రూ. 50 లక్షలు డిమాండ్ చేశారన్నారు. గూండా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న కేటీఆర్..గతంలో పదేళ్లు దోచుకున్నారు.. ఇప్పుడు కేటీఆర్ బినామీగా కౌశిక్ రెడ్డి డబ్బులు వసూలు చేయమన్నారా అని హుజూరాబాద్ కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు ప్రశ్నించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై ఓ మహిళ ఫిర్యాదు చేస్తే కేటీఆర్ ఎందుకు స్పందించడంలేదన్నారు. ఉప ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ గెలుస్తుందంటున్న కేటీఆర్?.. దమ్ముంటే హుజేరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్? రెడ్డితో రాజీనామా చేయించి గెలవమనండని సవాల్? చేశారు..

# గిరిజన హక్కుల పై దాడి చేస్తున్న బిజెపి పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కాంగ్రెస్ గిరిజనులకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి...
- ఖమ్మంలో ఐ టి డి ఏ ను తక్షణమే ఏర్పాటు చేయాలి:
- తండాల్లో సమస్యల పరిష్కారం కోసం ప్రతి తండాకు రూ .25 లక్షలు తక్షణమే విడుదల చేయాలి..
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్ లు డిమాండ్..
- తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ సదస్సులో డిమాండ్..




**సి కె న్యూస్ ప్రతినిధి:**కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా గిరిజన హక్కుల పై దాడి చేస్తుందని, ఈ దాడి పట్ల గిరిజన బిడ్డలు అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచిన గిరిజనులకు ఎన్నికల ప్రచార సందర్భంలో చేవెళ్ల లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వీరభద్రం, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్ విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న భూక్య వీరభద్రం, బండి రమేష్ లు మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు గిరిజన ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించాయని, గిరిజన బిడ్డలు తమ హక్కుల కోసం ప్రభుత్వాలను ప్రశ్నిస్తే గిరిజన బిడ్డలను ఎన్ కౌంటర్ల పేరుతో హతమార్చిన సంఘటనలు అనేక ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఖమ్మంలో తక్షణమే ఐటిడిఏ ను ఏర్పాటు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా గిరిజన తండాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.రాష్ట్రంలో గిరిజన సమస్యల పరిష్కారం కోసం,తండాల అభివృద్ధి కోసం ప్రతి తండాకు రూ .25 లక్షల విడుదల చేసి, తండాల అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గిరిజన నిరుద్యోగ యువతీ యువకుల కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, గతంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బంజారా పోడుబాట పాదయాత్ర ఫలితంగా గత ప్రభుత్వం 500 జనాభా దాటిన ప్రతి గిరిజన తండాను గ్రామ పంచాయతీగా గుర్తించిందని, గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పోడు భూముల్లో పోడు చేసుకొని జీవిస్తున్న గిరిజన బిడ్డలకు పోడు హక్కు పత్రాలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వాలు, నేటికీ వాటి ఊసే ఉత్తరం లేదని, ప్రతి సందర్భంలోనూ పోడు పెట్టాలు ఇస్తామని చెప్తున్నారు తప్ప పూర్తి స్థాయిలో అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తండాలలో చదువుకున్న యువతీ, యువకులు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని దుయ్యబట్టారు. సదస్సు ప్రారంభానికి ముందుగా తెలంగాణ గిరిజన సంఘం సీనియర్ నాయకులు హాళావత్ బాసు నాయక్ తెలంగాణ గిరిజన సంఘం జెండాను ఆవిష్కరించారు. మూడు గన్య నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్యా హరిబాబు,గిరిజన సంఘం సీనియర్ నాయకులు భూక్య కృష్ణ, భూక్యా నాగేశ్వరావు,హాళావత్ నరసింహారావు, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు తోటకూరి రాజశేఖర్, బిక్కసాని గంగాధర్, కెవిపిఎస్ పాలేరు డివిజన్ కార్యదర్శి కొమ్ము శీను, గిరిజన సంఘం నాయకులు వీరు నాయక్, భూక్యా జ్యోతి,
వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిట్టూరి వెంకన్న,తల్లూరి వెంకటేశ్వరరావు కర్ణబాబు,దారవత్ నాగేశ్వరరావు, పాలేరు డివిజన్ గిరిజన సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాల్వంచలో ప్రభుత్వ ఆసుపత్రిలో మొదలైన నూతన వైద్య సదుపాయాలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి,( సాయి కౌశిక్ )ఏప్రిల్ 23,**
పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా మంజూరైన అత్యాధునిక పరికరాలు అందుబాటు లోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. కొత్తగా చెవి, ముక్కు, గొంతు, దంత, కంటి మరియు ఎముకలు కీళ్ళ విభాగాలలో ఓపిడి మరియు సర్జరీ కి సంబంధించిన పరికరాలు ఇటీవలే స్థానిక ఎం.ఎల్.ఎ చేతుల మీదుగా ప్రారంభించబడి అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స కానీ మరే ఇతర విరిగిన ఎముకలు మరియు కీళ్ళ కు సంబంధించిన శస్త్రచికిత్స చేయబడును. అలాగే కంటికి సంబంధించిన పూర్తి స్థాయి ఓపీ చూడబడును మరియు అన్ని రకాల వైద్య పరీక్షలు ,చెవి, ముక్కు, గొంతు సంబంధించిన ఓపీ మరియు గొంతు, ముక్కు సంబంధించిన ఆపరేషన్లు దంత విభాగానికి సంబంధించిన అన్ని రకాల ఆపరేషన్లు అందుబాటు లోకి వచ్చాయని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ഠ

## గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలు జరపాలి.

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 23,**
కొత్తగూడెం/చుంచుపల్లి : ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే ఉత్సవాలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన చుంచుపల్లి సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, పేద ప్రజల పక్షాన నిల్చున్నది ఎర్రజెండానేనని, వారికి అనేక హక్కులు, సౌకర్యాలు సాదించి పెట్టింది ఎర్రజెండానేనని అన్నారు. కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక ఏఐటీయూసీ, సిపిఐ పోరాటం ఉందని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టం సాధించి పెట్టింది కమ్యూనిస్టులేనని అన్నారు. ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశామని, భవిషత్తులో మరింత అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలని, హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతోందని దీని గ్రామీణ కార్మికులు, ప్రజలు వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల్లో కలసిరావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో, కార్మిక క్షేత్రాల్లో జెండావిష్కరణలు జరపాలని, సదస్సులు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దీటి లక్ష్మీపతి, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, కంటెం శ్రీనివాసరావు, మాడే రాంప్రసాద్, కంటెం సత్యనారాయణ, దారా శ్రీనివాస్, కోడి లింగయ్య, మాధవరావు, రమణయ్య, లక్ష్మయ్య, రాధాకృష్ణ, దేవరగట్ల రాంబాబు, సాగర్, సత్తిబాబు, రాజు, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఇండికేటర్ వెయకుండ ఆగి ఉన్న లారీనీ ఢీకొని, మహిళా మృతి



**ఏప్రిల్ 23 ( సీ కే న్యూస్) చేగుంట:**బుధవారం 23. 4. 2025 నాడు ఉదయం 8,30 గంటల సమయంన కమ్మరి మంజుల,45, సంవత్సరాలు, భర్త నాగభూషణం, కులము కమరి,వృత్తి ఆర్ఎంపీ డాక్టర్, నివాసము గాజులరామారం కుత్బుల్లాపూర్ మండల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తన కూతురు గ్రామమైన రామారెడ్డి గ్రామము కామారెడ్డి జిల్లా, నుండి తన టీవీఎస్ జూపిటర్ గలదానిపై రామ్ రెడ్డి గ్రామం నుండి గాజులరామారం వెళుతుండగా మార్గమధ్యలో ఉదయం 10:30 గంటల సమయంలో చేగుంట గ్రామ శివారులోని సబ్ స్టేషన్ వద్ద ఎన్ హెచ్ 44 రోడ్డు పైన ఒక లారీ, ఆగి ఉండడంతో, లారీ డ్రైవర్ దానికి ఎలాంటి ఇండికేషన్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా లారీని రోడ్డు మీద ఆపగా కమ్మరి మంజుల తన వాహనము ముందు ఉండడంతో సడన్ బ్రేక్ వేయగా కంట్రోల్ కాక లారీకి ఢీకొంది, తనకు బలంగా తలగడంతో పాటు కుడి కాలుకు బలమైన రక్త గాయాలు, అయాయి, అక్కడికక్కడే మరణించారు, మృతురాలు కూతురైన కమ్మరి శృతిలయ ఫిర్యాదు మేరకు చేగుంట సబ్ ఇన్స్పెక్టర్, జి చైతన్య కుమార్ రెడ్డికి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

## రేషన్ డీలర్స్ సమస్య ల పై జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా పౌరసరఫాలశాఖ అధికారి కి వినతి పత్రం అందజేత



- గోదాము నందు రేషన్ డీలర్ కు తూకం వేసి బియ్యం లోడ్ వేయాలి
- రేషన్ షాపు లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం స్టాక్ ను గోదాం కు తరలించాలి
- రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వుకే శేఖర్ రావు

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్ )ఏప్రిల్ 23,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు వుకే శేఖర్ రావు మరియు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో లో బుధవారం జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా పౌరసరఫాలశాఖ అధికారి కీ కలిసి రేషన్ డీలర్స్ సమస్య ల పైన వినతి పత్రం అందజేశారు. రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వుకే శేఖర్ రావు మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుంచి సన్న బియ్యం పంపిణీ లో భాగం గా గోదాము నందు బియ్యం బస్తా తూకం వేయకుండా డీలర్ కు లోడ్ వేయడం తో డీలర్ కు నష్టం కలుగుతుంది అని అన్నారు. అలాగే గత మార్చి నెల లో రేషన్ షాప్ లలో మిగిలిన దొడ్డు బియ్యం నిల్వ లను షాప్ లలో ఉంచడం కష్టతరం గా మారిందని, బియ్యం తుట్టేలు కట్టి నాణ్యత కొల్పోవు చున్నది అని అన్నారు. కావున రేషన్ షాపు లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం స్టాక్ ను గోదాం కు తరలించాలి. మరియు గోదాము నందు రేషన్ డీలర్ కు తూకం వేసి బియ్యం లోడ్ వేయాలి జాయింట్ కలెక్టర్ కు మరియు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కీ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎ. రామా, జిల్లా కోశాధికారి బి .బాలు, జిల్లా ప్రచార కార్యదర్శి వి. వెంకటేష్, టేకులపల్లి మండల అధ్యక్షుడు ఎ. సంతులల్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ బై.పీసీలో గ్రూపు టాపర్గా ఇమ్మడి సుప్రియ



**ఏప్రిల్ 23 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**
స్థానిక ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ బైపిసి గ్రూపులో 440 మార్కులకు గాను 396 మార్కులు సాధించి బై పి సి గ్రూప్ టాపర్గా నిలిచిన ఇమ్మడి సుప్రియ

## నిజమైన నిరుపేదలను గుర్తించి ఇండ్లు కేటాయించాలి.

- అరూరు గ్రామ ప్రజలు నిరుపేదలు ఎమ్మెల్యేకి విన్నపం.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 23.**వలిగొండ మండలంలోని అరూర్ మరియు అన్ని గ్రామాలలో ఎస్సీలు బీసీలు నిరుపేదలు ఇండ్లు శిథిల వ్యస్తలో ఉన్నాయి భూమి లేని వాళ్లు రోజు కూలి పని చేసుకునే వాళ్ళు ఇండ్లు లేక ఇబ్బంది పడుతున్నారు ప్రతి గ్రామానికి 30 నుంచి 35 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినవి తొలుతగా నిరుపేదలకే అర్హులకే ఇండ్లు మంజూరు చేయాలి అధికారులు పార్టీ నాయకులకు భూమి ఉండి ఇండ్లు ఉండి అన్ని విధాలుగా ఉన్న వాళ్లకు మంజూరు చేస్తున్నట్టు తెలుస్తుంది గౌరవనీయులు ఎమ్మెల్యే గారు మరియు అధికారులు వలిగొండ మండలంలోని అన్ని గ్రామాలలో మళ్లీ ఒకసారి అధికారుల తోటి సర్వే చేసి అసలైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలి గ్రామ సభలు పెట్టి అర్హులను ఎంపిక చేయాలని నిరుపేదలు కోరుతున్నారు



## 18వ సారి ఓ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేసిన చేతన మీ సేవ నిర్వాహకులు భూక్య రంజిత్.

మరో మరో మానవత్వాన్ని చాటుకున్న భూక్య రంజిత్ నాయక్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 23,**
భద్రాచల పట్టణంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ రోడ్ లో గల ఉదయ హాస్పిటల్ లో అశ్వాపురం మండలం రామచంద్రపురం సిపిఎం పార్టీ గ్రామ శాఖ సభ్యులు రైతు సంఘం నాయకులు కామ్రేడ్ బద్దం సెంబిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. రక్త పరిమళం తక్కువగా ఉండటంతో వైద్యులు ఎమర్జెన్సీగా రక్తం ఎక్కించాలని సూచించారు. రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న పరిస్థితి చేతన మీసేవ నిర్వాహకులు భూక్య రంజిత్ నాయక్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు ఓ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేయించి అనారోగ్యంతో బాధపడుతున్న సెంబిరెడ్డి ని ఆదుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాతకు ట్రస్ట్ నిర్వహకులు బంధువులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెహల్గాం ఉగ్రదాడిని కండిస్తున్నాం.

**ఉగ్రమూలాలను అంతం చేస్తేనే దేశానికి, పౌరులకు రక్షణ.**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 23,**కొత్తగూడెం : పెహల్గాం లో పౌరసమాజం పై ఉగ్రవాదుల దాడి అమానుశమని, ఈ దాడిని, హత్యాకాండను కండిస్తున్నామని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సబీర్ పాషా అన్నారు. పెహెల్గం ఉగ్రదాడిపై వారు స్పందిస్తూ ఈ విధమైన దాడులు హత్యాకాండ, హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవటం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిం ఉంచాలని, ఉగ్రవాదాన్ని తుద ముట్టించి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఉగ్రము మూలాలను అంతం చేస్తేనే దేశానికి దేశ పౌరులకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. దేశ ప్రజల ప్రాణబద్రతకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. అమాయక ప్రజలను చంపడం ద్వారా ఉగ్రవాదులు సాధించేది ఏంటని ప్రశ్నించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి వారు సంతాపం ప్రకటించారు, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# భూ వివాదాల సమస్యలకు భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టంతో సంపూర్ణ పరిష్కారం..



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రైతులు, భూ యాజమానులు సంతోషంగా ఉండేలాగా అధికారులు కృషి చేయాలి
- మధిర మండల కేంద్రంలో భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/మధిర, ఏప్రిల్- 23**
భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టంతో అపరిష్కృత భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసి భూ యాజమానులు, రైతులు సంతోషంగా ఉండేలాగా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.
బుధవారం మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ లో మధిర మండలానికి సంబంధించి భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూముల పై జరుగుతున్న వివాదాలను తొలగించి, పారదర్శకంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమాచారం, జిపిఎస్ ప్రక్రియ తో మరొకసారి సర్వే చేపట్టి పూర్తి సరిహద్దులు చేసి భూ యాజమాన్యం నిర్ధారించడం జరుగుతుందని వివరించారు.
ప్రజల భూ సమస్యలకు పరిష్కారం చేయడానికి చక్కని అవకాశం భూభారతి చట్టంతో రావడం హర్షనీయమని అన్నారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు పరిష్కరించుకోవడానికి కొత్త చట్టం ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.
భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించేవారని, నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ అప్లై ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి చట్టం రూపొందించారని తెలిపారు.
మండల తహసిల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా నిర్వహిస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డులను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు.
న్యాయబద్దంగా భూమి కలిగిన ప్రతిఒక్కరికి భూ భద్రత, భూ హక్కుల రక్షణ కల్పించి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్గిగే విధంగా ఈ చట్టాని క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు.
సాదా బైనామా దరఖాస్తులకు పూర్తి స్థాయిలో విచారణ చేసి, సంబంధిత అందరికి నోటీసులు జారీచేసే, ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు.
కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేప్పుడు తప్పులు చేస్తున్నట్లు, వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.
కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి, చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదా బైనామ క్రమబద్ధీకరణ, మ్యుటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డు/ఖాతాలు, సమర్థ అధికారి, అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.
ఈ కార్యక్రమంలో మధిర మండల తహసీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమీషనర్ సంపత్, అదనపు డీఆర్డీవో నూరొద్దీన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆన్యువల్ సెలబ్రేషన్ మండల విద్యాధికారి నీరజ




**ఏప్రిల్ 23, (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలం చందాయి పెట్ ప్రభుత్వ పాఠశాలలో, మంగళవారం రాత్రి ఘనంగా ఆన్యువల్ డే సెలబ్రేషన్ జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి నీరజ హాజరయ్యారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు,, ప్రవేట్ పాఠశాలకు దిటుగా ఉన్నాయని, విద్యార్థిని,విద్యార్థులు, చేసినటువంటి సాంస్కృతి కార్యక్రమాలు, డాన్సులు , నాటికలు చూస్తుంటే ఇవి కేవలం పెద్దపెద్ద కార్పొరేట్ స్కూల్లోనే జరుగుతాయి, కానీ మన మండలంలో ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్, విట్టల్ రెడ్డి, నర్సింలు, సలీం, , గిరిధర్, ,సిద్ధిరములు,శ్రీనివాస్, బంగారయ్య, వీణ, స్వప్న, సౌజన్య, శంకర్, రాములు, దామోదర్, విద్యార్థి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## ధాతృత్వం చాటుకున్న గడ్డం దశరత గౌడ్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**యధాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ని సరస్వతి విద్యాలయం ఇ/మీ పాఠశాల లో నిర్వహించిన కార్యక్రమంలో నిరుపేద కుటుంబానికి చెందిన జంపాల లావణ్య (ఇద్దరు కుమారులు) విద్యార్థులకు ఆదర్శ నంది అవార్డు గ్రహీత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం దశరథ గౌడ్ 20000 రూపాయల ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి అండగా ఉంటా నాని మాట ఇచ్చారు ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త పాఠశాల కరస్పాండెట్ తోర్ర విష్ణు మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్న మా ఏకైక పాఠశాల సరస్వతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాల. విద్యార్థులు వేసవి సెలవుల్లో బావులు,చెరువులు దగ్గరకు వెళ్లవద్దు అని జాగ్రత్తగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంజాల నరసయ్య గౌడ్ వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య గారు పేరెంట్స్ కమిటీ చైర్మన్ బూడిది శేఖర్ గౌడ్ చెరుకు శ్రీను గౌడ్ ఉపాధ్యాయులు చెరుకు విష్ణు యాసీన్ సుధాకర్ సంతోష మాధవి తదితరులు పాల్గొన్నారు

## పల్లెర్ల గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా మాట్లాడుతూ ప్రయివేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అనే నినాదంతో ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు . పిల్లలకు అక్షర జ్ఞానం కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తూ ప్రభుత్వ బడులను నడిపిస్తుంటే పిల్లల తల్లిదండ్రులు మాత్రం ప్రయివేటు పాఠశాల లోనే వారి పిల్లలను చదివిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . వేసవి సెలవుల తరువాత పాఠశాల ప్రారంభం కాగానే గ్రామ ప్రజలు , యువత అంత ఏకమై ప్రయివేటు పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అని ఇంటింటికి తిరిగి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే బాధ్యత తీసుకోవాలని కోరారు . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కోరుకంటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించడానికి అఖిల పక్ష నాయకులు , గ్రామ ప్రజలు , యువత సహకరించరించాలని కోరారు . ప్రతి గ్రామానికి దేవాలయం ఎంత ముఖ్యమో విద్యాలయం కూడా అంతే ముఖ్యం అని అన్నారు . మన పాఠశాలలో అన్ని మౌళిక సదుపాయాలు ఉన్నాయని ప్రశాంత వాతావరణం నాణ్యమైన విద్య మన ఉపాధ్యాయులు అందిస్తున్నారని తెలిపారు . ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ మాట్లాడుతూ పల్లెర్ల గ్రామానికి ఒక్క ప్రయివేటు పాఠశాల
వాహనాలు రావొద్దు అని డిమాండ్ చేశారు . మా ఊరు పిల్లలను మా ఊరిలోని చదివిస్తాం అని అన్నారు . రేపటి నుంచి ఒక్క ప్రయివేటు పాఠశాల వాహనం వచ్చిన ఖచ్చిరు దగ్గర నిరాహారదీక్ష చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శ్రీనివాస్ రావు , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య , గ్రామ నాయకులు పొడుగు వెంకటేష్ , సోలిపురం ప్రతాప్ రెడ్డి , కంబాలపల్లి కిష్టయ్య , ఉపాధ్యాయులు వెంకట్ నర్సయ్య , శంకర్ , విజయ్ కుమార్ రెడ్డి , త్యాగరాజు , శేఖర్ , షమీమ్ , సమీనా , నాగమల్లు , రవీందర్ , విజయ , మోహన్ , వేణు , గ్రామ ప్రజలు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## పహల్గాం ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం...




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకలపై దారుణంగా కాల్పులు జరిపి 26 మంది భారతీయులను చంపేయడం అత్యంత కిరాతక చర్య అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. బుధవారం సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ టి రోడ్ నిర్మల్ హృదయ్ హై స్కూల్ వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం ముసుగులో ఎవ్వరూ చేసినా వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ లో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత సాధారణ పరిస్థితులు ఏర్పడ్డాయి అని ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా చెప్పడం శోచనీయం అని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి దేశంలో వచ్చిన తర్వాత మత ఉన్మాద ఘటనలు పెరిగాయని, మత ఉగ్రవాదుల సంస్థలను నిలువరించేందుకు కేంద్రం ఏమి చర్యలు చేసిందో దేశ ప్రజలకు మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలపై ఆర్థిక భారాలు వేయడం, దేశాన్ని గుండుగుంతగా కార్పొరేట్ సంస్థలకు అమ్మేయడం చివరికి భారత పర్యటనకు రక్షణా కూడా ఇవ్వలేని పరిస్థితులను మోడీ ప్రభుత్వం తెచ్చింది అని తీవ్రంగా విమర్శించారు. ఇంటిలిజెన్స్ అధికారులు తీరు అత్యంత పేలవంగా ఉంది అని, కనీసం ఉగ్రవాదుల కదలికలను కూడా గుర్తించలేని పరిస్థితుల్లో ఇంటిలిజెన్స్ వుంది అని విమర్శిస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ఇటువంటి ఉగ్రవాదుల దాడులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల ఏరివేతకు అన్ని పార్టీల సహకారం ఉంటుంది అని, కానీ మోడీ ప్రభుత్వం ఇటువంటి సంఘటనలు పట్ల చిత్తశుద్ధితో పని చేయాలని డిమాండ్ చేశారు . ప్రపంచంలో, భారత దేశంలో అది ఏ మతం ఉన్మాదం అయినా అందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు. వెంటనే ఈ ఉగ్రవాదుల చర్యలపై విచారణ జరిపి గుర్తించి ఉరిశిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు ఎంఏ జబ్బార్, దొంగల తిరుపతిరావు, ఎస్ కె మీరా సాహిబ్, బండారు రమేష్, ఎన్.మనోహర్, మెరుగు సత్యనారాయణ , భుక్యా శ్రీనువాసురావు, వై శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, ఎస్ కె నాగులు మీరా, వజేనేపల్లి శ్రీనువాసురావు, బి.ఉపేంద్ర , కళ్యాణం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఆడబిడ్డలతోనే సృష్టి మనుగడ... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఆడపిల్లలకు సమానంగా అవకాశాలు కల్పించడం మన ఇంటి నుండే ప్రారంభించాలి.**

**మధిర మండలం దెందుకూరు గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శు భాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -23:**
మానవ సృష్టి మనుగడ ఆడబిడ్డలతోనే సాధ్యం అవుతుందని, ఆడబిడ్డ ఇంటికి అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప – మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మధిర మండలం దెందుకూరు గ్రామంలోని ఎస్.కె సుహనా, సమీర్ దంపతులకు 23 మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శు భాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు.
ఆడబిడ్డలను గొప్పస్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువకాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని తెలిపారు.
జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శు భాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సిపిఓ ఏ. శ్రీనివాస్, మధిర తహసీల్దార్ రాంబాబు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## భూ హక్కుల నమోదు ప్రక్రియ కోసం రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నేలకొండపల్లి మండలంలోని గ్రామాల నుంచి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకొన్న దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్


**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/నేలకొండపల్లి, ఏప్రిల్ -23**
భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.
బుధవారం జిల్లా కలెక్టర్ నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం సందర్శించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ మండలం నేలకొండపల్లిలో రెవెన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా బుధవారం వరకు గ్రామాలలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల స్థితిగతులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఇప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తు వివరాలు, ఏలాంటి భూ సమస్యలు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. భూ భారతి కొత్త చట్టం ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ చట్టం అమలు పరిధిలో శాశ్వత పరిష్కారాలకు మార్గం సూచించారు. నేలకొండపల్లి మండలంలో భూ సమస్యలు పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. గత చట్టం కంటే కొత్త చట్టం లో మెరుగైన అంశాలు ఉన్నట్లు కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా ఎస్డీసి, పాలేరు నియోజక వర్గ నోడల్ అధికారి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ శ్రీసువాస్, అధికారులు, తదితరులు ఉన్నారు.



## రైతుల భూములను భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం... జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ

- భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం
- ఎర్రుపాలెం మండలం జమలాపురం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్లో తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 అవగాహన సదస్సును నిర్వహించిన జిల్లా రెవెన్యూ అధికారిణి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ఎర్రుపాలెం, ఏప్రిల్- 23**

రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. బుధవారం జిల్లా రెవెన్యూ అధికారిణి, ఎర్రుపాలెం మండలం జమలాపురం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్లో, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు.భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ -సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు.

భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టం లో కీలక అంశాలు, చట్టంలోని వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత, ఎర్రుపాలెం మండల ఎంపిడివో సురేందర్, తహసీల్దార్ ఉషా శారద, వ్యవసాయ శాఖ ఏడి స్వర్ణ విజయ చంద్ర,మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి .. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలి
- భూగర్భజలాల పెంపుకై ఇంకుడుగుంతల నిర్మాణంకు ప్రజలు సహకరించాలి.
- ఇంకుడుగుంతుల నిర్మాణాలు, త్రాగునీరు పై మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఏప్రిల్ -23:**వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ఠ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ అన్నారు.

బుధవారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా, ఇంకుడుగుంతల నిర్మాణం పై అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంటింటికి త్రాగునీటి సరఫరాలో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, క్లియర్ చేసిన దరఖాస్తుల ఫాలోఅప్ తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ఎక్కడ త్రాగునీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కడ త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా వేసవి కాలంలో ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలని, దీనికి అనుబంధంగా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ముందుగానే చెక్ చేసి పెట్టుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని, అవసరమైన చోట తాత్కాలిక ప్రత్యామ్నాయ పనులు చేపట్టాలని అన్నారు. త్రాగునీరు సరఫరా సమయపాలనంగా ఇచ్చే విధంగా సిబ్బంది పనిచేయాలన్నారు.

ప్రతి కమర్షియల్ భవనాలు, అపార్ట్మెంట్, వ్యాపార సముదాయాలు, ఇంటి ప్రక్కన ఖాళీ స్థలం ఉన్న వారు ఇంకుడుగుంతల ఏర్పాటును తప్పనిసరిగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తమ పరిధిలో వార్డ్ ఆఫీసర్లు ప్రతి ఇంటిని సందర్శించి ఇంకుడుగుంతల నిర్మాణం పై అవగాహన కల్పించాలన్నారు. ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని భూగర్భజలాలుగా మారుస్తూ నీటి నిల్వలను మెరుగుపరచవచ్చని అన్నారు. దోమల వ్యాప్తి తగ్గుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డివో సన్యాసయ్య, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి...

- ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి రాజేశ్వరి
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- నేలకొండపల్లి మండలం బుద్దారం, గువ్వలగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన నోడల్ అధికారిణి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/నేలకొండపల్లి, ఏప్రిల్ -23**

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. సోమవారం నేలకొండపల్లి మండలం బుద్దారం, గువ్వలగూడెం గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు.

బుద్దారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 69, గువ్వలగూడెం గ్రామానికి సంబంధించి 63 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధేయవాద ఐక్య ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం : డాక్టర్.కూరపాటి, డాక్టర్ కేవీకె., కవి.సీనియర్ జర్నలిస్ట్ ప్రసేన్.

- మైనారిటి హక్కుల సాధన కోసం... హమ్.. సబ్... ఏక్... హై...
- దేవుడి మాన్యాలైన వక్ఫ్ భూములపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జోక్యం తగదు..
- ప్రభుత్వ ఏర్పాటు, అధికార పీఠ అధిరోహణ కృషికి దిశగా ముస్లిం మైనారిటీల పాత్ర కీలకం ముస్లింలకు ఫలాలు శూన్యం.. :రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాధిక్ అలి.
- %ణతీ.దీ.=%.అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా మా సంఘ కార్యక్రమాలు...
- ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం దశల వారి ఉద్యమ కార్యాచరణ....
- సయ్యద్ సాధిక్ అలి అధ్వర్యంలో ముస్లిం మైనారిటీ నేతల సన్నాహక సదస్సులో వక్తలు..

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఏప్రిల్ 23.::**మైనారిటి హక్కుల సాధన జరగాలంటే గాంధేయవాద ఐక్య ఉద్యమాలతోనే సాధ్యం అని వక్తలు ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ కేవీ కృష్ణారావు, ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ ప్రసేన్, రూరల్ సీ.ఐ. రాజు అన్నారు.. బుధవారం ఖమ్మం సంఘ కార్యాలయంలో జరిగిన నాలుగు మండలాల సన్నాహక సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు..

మైనారిటీల హక్కుల సాధన, వక్ఫ్ భూముల సవరణ చట్ట%శీ% రద్దు అంశాలలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ గాంధేయ మార్గంలో శాంతియుతంగా ఉద్యమిస్తూ..

హక్కులను సాధించుకునే దిశగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక కృషి చేస్తుందని అందుకు తమ సలహాలు సూచనలతో పాటు సహాయ సహకారాలను అందిస్తామని వారన్నారు..గడ్డిపోచలను మోకుతాడు వలె...దృఢంగా మన ఐక్యతకు నిదర్శనంగా నిలవాలనివారుఆకాంక్షించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఈ వేదిక కార్యక్రమాల నిర్వహణ ఉండటం అభిన%శీ%దనీయమని వారు ఉద్ఘాటించారు..

వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు చట్టంను కేంద్రం తక్షణమే రద్దు చేసుకోవాలని వారు కేంద్రాన్ని కోరారు.. సమస్యల పరిష్కారం కోసం బహు జనుల%శీ%తా ఈ వేదిక ద్వారా తమ గళాన్ని స్వరాన్ని శాంతి మార్గంలో వినిపించాలని సూచి%శీ%చారు..

అనంతరం రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాధిక్ అలి మాట్లాడుతూ...

కేంద్ర ప్రభుత్వ పరిధిలో గల పలు సమస్యల పరిష్కారం, ముస్లిం మైనారిటీల ఆత్మ గౌరవ రక్షణ కోసం దేశవ్యాప్త శాంతి ఉద్యమాలకు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు..భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా తమ సంఘం పనిచేస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు..

కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమ పథకాల అమలు, పథకాల ప్రవేశంలో సవతి తల్లి ప్రేమను చూపుతుందని ఆయన విమర్శించారు..

ముస్లిం మైనార్టీలకు చెందిన సంక్షేమ పథకాలలో సబ్ ప్లాన్ ను కేటాయిస్తే... ముస్లిం మైనార్టీల కోసం నిధులు కేటాయించ బడతాయని, ఆ నిధులు దారి మల్లె అవకాశం ఉండదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం మైనార్టీలకు చెందిన ముస్లిం కార్పొరేషన్ సంస్థలకు నిధులు కేటాయిస్తే ముస్లిం మైనార్టీల ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు..

అదేవిధంగా ముస్లింలకు చెందిన వక్ఫ్ భూములు (దేవుడి మాన్యాలు)లను ముస్లిం మైనార్టీల నుంచి లాక్కునే హక్కు కానీ, ముస్లిం మైనార్టీలకు చెందిన ఈ వక్ఫ్ భూములలో ముస్లిమేతరులను సభ్యులుగా చేరుస్తూ తీసుకునే నిర్ణయాలు కానీ ముమ్మాటికి సరికాదని హెచ్చరించారు..

భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించక ముందు నుంచే రాజులు, దేవుడు మాన్యాల పేరుతో హిందువులు సైతం దేవాథాయా భూములుగా పీర్ల చావిడికి, దర్గాలకు మసీదులకు భూములను ధారాదత్తం చేశారని ఆయన గుర్తు చేశారు..వక్ఫ్ భూములు ఏ ప్రభుత్వానికి చెందిన భూములు కావని, వక్ఫ్ భూములలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల జోక్యం తగదని ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ భూములకు చెందిన సవరణ చట్టంను తక్షణమే రద్దుచేసి ముస్లిం మైనార్టీల ఆత్మ గౌరవంను కాపాడే విధంగా కృషి చేయాలని సూచించారు..

భారతదేశ వ్యాప్తంగా ఏ పార్టీ నేత అయినా అధికార పీఠాన్ని అధిరోహించాలంటే ముస్లిం మైనార్టీల కృషితోనే సాధ్యం అయిందని, అన్నారు.. కానీ శ్రమ తప్ప ఫలాలు మాత్రం ముస్లి%శీ% మైనారిటీలకు దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..

అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాలుగు మండలాల నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఆయన శాలువాలు జ్ఞాపకాలతో ఘనంగా సత్కరించారు.. అనంతరం నూతనంగా నియమితులైన కమిటీ నేతలు సాదిక్ అలిని శాలువాతో ఘనంగా సత్కరించారు..

ఈ సన్నాహక సదస్సులో పలు మండలాల అద్యక్షులు నేలకొండపల్లి అధ్యక్ష,కార్యదర్శులు సుభాని మియా, అహ్మద్ మియా, మండల అధ్యక్ష కార్యదర్శులు తిరుమలాయపాలెం మండల అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ సైదా సాహెబ్, ఎస్కే సుభాన్, ఖమ్మం రూరల్ మండలం అధ్యక్ష కార్యదర్శులు మొహమ్మద్ గౌస్ పాషా, షేక్ హుస్సేన్, కూసుమంచి మండల అధ్యక్ష కార్యదర్శులు మొహమ్మద్ సైదా పాషా, మహమ్మద్ రషీద్ మౌలానా, పాల్గొన్నారు.. సదస్సులో ప్రసంగించిన వారిలో డాక్టర్ నజీరుద్దీన్, హుస్సేన్, మౌలానా యాసిన్, ఆలీ%శీ% ఆరిఫ్, గౌస్, ఖాసీం, జబ్బార్, రషీద్, ఇబ్రహీం ఖాన్, వున్నారు. ఈ సదస్సులో నాయకులు ఖాజామియా, అబ్దుల్, సోందుమియా, ఇబ్రహీం, హుస్సేన్, లతీఫ్, మౌలానా సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.




## ఇష్ట రీతిన ఫ్లెక్సీలు, హెూర్డింగులు ఏర్పాటు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు.

భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్,.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 23,**భద్రాచలం సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ కూడా అనుమతులు లేకుండా ఎవరైనా ఇష్ట రీతిన హెూర్డింగులు కడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ఇటీవల కాలంలో కొందరు రోడ్ల పక్కన, డివైడర్లకు మధ్య ఇష్టాను సారంగా ఫ్లెక్సీలు కడుతున్నారు. ఇలాంటి చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నది. అంతే కాకుండా వర్షాలు, ఈదురు గాలులు నేపథ్యంలో ఫ్లెక్సీలు, హెూర్డింగ్ లు తెగిపోయి ప్రమాదాలు సంభవించే అవకాశాలు కూడా ఉన్నాయి. కాబట్టి గ్రామ పంచాయతీ అధికారుల అనుమతి తీసుకున్న ప్రకారం వారు కేటాయించిన స్థలాల్లోనే ఫ్లెక్సీలు, హెూర్డింగులు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఇక మీదట ఎవరైనా ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు, హెూర్డింగులు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలకు మరియు ఇతర ప్రమాదాలకు కారకులయ్యే వారి పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎలాంటి పుట్టినరోజు, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన, బ్యానర్లను అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన, ప్రమాదాలకు కారణమయ్యేలా ఏర్పాటు చేసిన వారిపై ఖచ్చితంగా చర్యలు తప్పవు. అంతేకాకుండా ఆ ఫ్లెక్సీలు, హెూర్డింగులు ప్రింటింగ్ చేసి వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

## అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 23.**భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడి,అమాయక ప్రజల మరణానికి కారకులైన ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ గారు, జిల్లా నాయకులు బంధారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య,కొప్పుల యాదిరెడ్డి, రాచకొండ కృష్ణ మరియు జిల్లా సీనియర్ నాయకులు, మండల సీనియర్ నాయకులు , మండల పదాధికారులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద ఆర్ట్ ఆఫ్ లివింగ్ హ్యాపినెస్ ప్రోగ్రామ్ సద్వినియోగ పరచుకోండి.

- మణుగూరు ఓసి ప్రాజెక్టు అధికారి బి శ్రీనివాసచారి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 23, పివి కాలనీలో మూడు రోజులపాటు నిర్వహించే ద ఆర్ట్ ఆఫ్ లివింగ్ హ్యాపినెస్ ప్రోగ్రామ్ సద్వినియోగ పరచు కోవాలని మణుగూరు ఓసి ప్రాజెక్టు అధికారి బి శ్రీనివాస చారి కోరారు. బుధవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుప్రసిద్ధ యోగా గురువు రవిశంకర్ మార్గదర్శకత్వంలో ద ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ తెలుగు భాషలో హ్యాపినెస్ ప్రోగ్రామ్ మణుగూరులో నిర్వహిస్తోందనీ. ఇది శాంతి, ఆనందం, ఆరోగ్యకరమైన జీవన విధానం కోసం రూపొందించ బడిందనీ. ఈ మూడు రోజుల హ్యాపీనెస్ ప్రోగ్రాం 24.04.2025 నుండి 26.04.2025 వరకు జరుగుతుంది.

ఉదయం బ్యాచ్: ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు మరియు 10 గంటల నుండి 1.00 గంట వరకు ఇల్లందు క్లబ్, సి టైప్ కాలనీ, మణుగూరు.సాయంత్రం బ్యాచ్: సాయంత్రం 6 గంటల నుండి సాయంత్రం 9 ,గంటల వరకు కమ్యూనిటీ హాల్, పీ వి కాలనీ, మణుగూరు సుదర్శన క్రియ ద్వారా మెరుగైన ఆరోగ్యం, మానసిక ప్రశాంతత పొందేందుకు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సర్వర్ నబి తదితరులు పాల్గొన్నారు.

వివరాలకు , బి. శ్రీనివాస చారి,ప్రాజెక్ట్ ఆఫీసర్, ఎం ఎం జి ఓ సి పి సెల్ .9491145306, నబి ,సర్వే ఆఫీసర్, సెల్ నెంబర్. 83329 75284 కాల్ చేయండి అని తెలిపారు.

## మా కళాశాలలో చేరండి!

- ఉన్నత లక్ష్యాన్ని సాధించండి ...!



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 23, పాల్వంచ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ పాల్వంచ అధ్యాపక బృందం 2025-26 సంవత్సరానికి గాను డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కొరకు క్యాంపెయినింగ్ ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ నేతృత్వంలో కళాశాలలోని అధ్యాపక అధ్యాపకేత్ర బృందము కళాశాలకు సంబంధించిన గోడ పత్రాలు, కరపత్రాలను తీసుకుని వివిధ గ్రామాలకు కళాశాలలకు తిరిగి, విద్యార్థులను వారి యొక్క తల్లిదండ్రులను కలిసి వారికి కళాశాలలో ఉన్నటువంటి వసతి సౌకర్యాలు గురించి, కళాశాలలో ఉన్నటువంటి అనుభవజ్ఞులైన నైపుణ్యం కలిగినటువంటి నెట్ సెట్ మరియు పిహెచ్డీ అర్హతలు కలిగినటువంటి అధ్యాపక బృందం ఉన్నారని, కళాశాలలో విశాలమైనటువంటి తరగతి గదులు, ప్రతి క్లాసులో స్మార్ట్ బోర్డ్ గ్రీన్ బోర్డుతో పాఠాలను చెప్పడం జరుగుతుందని, అదేవిధంగా కళాశాలలో 30 లక్షల విలువ చేస్తే కంప్యూటర్ ల్యాబ్, అధునాతన సౌకర్యాలు కలిగినటువంటి కళాశాల లైబ్రరీ, ఓ ఆర్ ఓఆర్ వాటర్ ప్లాంట్, విశాలమైనటువంటి సెమినార్ హాలు కలిగి ఉందని తెలియజేశారు. వివిధ రకాల ఎక్విప్మెంట్ కలిగిన సైన్స్ లాబరేటరీలు కూడా కలిగి ఉన్నామని తెలియజేశారు.ఈ సంవత్సరము బాలికల కొరకు సెంట్రలైజ్డ్ ఏసీ తో కూడినటువంటి చక్కని హాస్టల్ భవంతిని కూడా కళాశాలలోనే నిర్మించడం జరుగుతుందని ఇది చుట్టుపక్కల ఉన్నటువంటి పేద విద్యార్థులకు ముఖ్యంగా బాలికలకు ఎంతో ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ సందర్భంగా అడ్మిషన్స్ కోఆర్డినేటర్ డి రమేష్ మాట్లాడుతూ%ఆ%ప్రభుత్వ కళాశాలలో చదివినటువంటి విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ ఉద్యోగము సాధించే విధంగా మన కళాశాలలో బోధన జరుగుతుందని,డిగ్రీ స్థాయిలోనే ఈ సంవత్సరము నైపుణ్య అభివృద్ధి కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగిందని, కళాశాల అటానమస్ వచ్చిన తర్వాత చాలా అభివృద్ధి చెందిందని ఈ కళాశాలలో విద్యార్థులు చేరడం ద్వారా వారు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకున్నట్టుగా జీవితంలో మంచి లక్ష్యాలను సాధిస్తారని తెలియజేశారు. ఈ అడ్మిషన్స్ క్యాంపెనింగ్ కొరకు కళాశాలలో ఉన్నటువంటి అధ్యాపక అధ్యాపకేతర బృందాలను టీంలుగా ఏర్పాటు చేసి ములకలపల్లి టేకులపల్లి, మణుగూరు ,పాల్వంచ మండలం జూలూరుపాడు, ఏనుకూరు వరకు అడ్మిషన్స్ కొరకు ప్రచారం చేయడం జరుగుతుందని అధ్యాపక బృందం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జై మాధవి డాక్టర్ వేముల కామేశ్వరరావు పారిల్లి శ్రీనివాస్ డాక్టర్ శెట్టి స్వరూప రాణి పొట్లపు శ్రీనివాసరావు కోటగిరి రాంబాబు డాక్టర్ ఎన్ శ్రీదేవి, ధర్మారావు పవన్ కుమార్ బి రమేష్ భాను ప్రవీణ్ విమల దీపిక హారిక పర్వీన్ కావ్య లీల తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసనగా క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తుండగా లైట్స్ బంద్ చేయడం దౌర్భాగ్యం

- ఉగ్రవాదులు పాకిస్తాన్ లో ఉన్నారా లేక భారతదేశంలో ఉన్నారో అర్థం కాని పరిస్థితి
- ఇంత దౌర్భాగ్యానికి పాల్పడిన వారిని వదిలేదే లేదు
- తప్పు ఎవరిదైనా కఠినంగా శిక్షించాలని కోరిన బిజెపి నాయకులు
- పోలీసులకు వినతి వినతి పత్రం అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు

సి కే న్యూస్ షాద్ నగర్: ఏప్రిల్ 23:రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పహల్గామ్ లో పర్యాటకులపై జరిగిన దాడిని ఖండిస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈరోజు అనగా బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో క్యాండిల్ ర్యాలీ తీయడం జరిగింది. ర్యాలీ సమయంలో షాద్ నగర్ ముఖ్య కూడలికి చేరుకున్న హిందూ ఐక్యవేదిక నాయకులు మీడియాతో మాట్లాడుతుండగా ఉన్నట్టు ఉండి లైట్స్ బంద్ చేయడం బాధాకరం,ఇంతటి దౌర్భాగ్యానికి పాల్గొన్న వారిని కఠినంగా శిక్షించాలని బిజెపి నాయకులు కోరారు. హిందువులారా ఇప్పటికైనా మేల్కొనండి ఇంత దౌర్జన్యం జరుగుతుంది అలాగే ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి వెనువెంటనే మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ చేయడం జరిగింది. స్పందించిన మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి తక్షణమే సిబ్బందిని అక్కడికి పంపించారు.ఈ విషయంపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. హిందూ బంధువులారా ఇప్పటికైనా మేల్కొని రేపు జరిగే ర్యాలీలో కచ్చితంగా భారీ సంఖ్యలో పాల్గొంటారని కోరారు.

# TGEJAC ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగే బైక్ ర్యాలీ



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఏప్రిల్ 25వ తేదీన %u+జుజీూజ% ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగే బైక్ ర్యాలీ మరియు ఉద్యోగుల సదస్సును మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయండి : %u+జుజీూజ% మహిళా విభాగం పిలుపు . టిఎన్జిఓస్ భవన్లో ఖమ్మం జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీలోని అన్ని ఉద్యోగ సంఘాల మహిళా విభాగం నాయకుల మరియు మహిళా ఉద్యోగినిల సమావేశం జరిగింది .ఏప్రిల్ 25వ తేదీ %u+జుజీూజ% ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగే బైక్ ర్యాలీని, ఉద్యోగుల సదస్సును మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని %u+జుజీూజ% మహిళా విభాగం నాయకులు కోరారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు, ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల కారణంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ద్రవ్యోల్బణం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో కరువు భత్యం (డియర్‌నెస్ అలవెన్స్ - %ణూ%) సకాలంలో మంజూరు కాకపోవడం, కూరగాయలు, పప్పులు, కిరాణా సరుకుల ధరలు గణనీయంగా పెరగడం వంటి అంశాలు ఉద్యోగుల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తున్నాయని, ఈ సమస్యలు మహిళా ఉద్యోగులపై మరింత తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎందుకంటే వారు కుటుంబ బాధ్యతలను సమతుల్యం చేస్తూ ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, 2025లో తెలంగాణలో ద్రవ్యోల్బణం గణనీయంగా పెరిగింది అని ఈ ద్రవ్యోల్బణం ఉద్యోగుల జీతాల వాస్తవ విలువను తగ్గిస్తోంది, ఆదాయం ధరల పెరుగుదలతో సమానంగా పెరగడం లేదు.సాధారణంగా, ద్రవ్యోల్బణం ప్రభావాన్ని తగ్గించడానికి ప్రభుత్వం కరువు భత్యాన్ని మంజూరు చేస్తుంది. అయితే, తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం మంజూరులో జాప్యం,

5 డి.ఏ లు పెండింగ్ ఉండటం భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేదని

కేంద్ర ప్రభుత్వం ద్రవ్యోల్బణ రేటును బట్టి కరువు భత్యాన్ని సవరిస్తూ ఎప్పటికప్పుడు డి.ఏలు మంజూరు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వెనుకబడి ఉందని దీని వలన ఉద్యోగులు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని ఎందుకంటే జీతాలు రోజువారీ ఖర్చులను కవర్ చేయడానికి సరిపోవడము లేదని ఇది వారి ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తోంది అని అన్నారు.

చాలా మంది మహిళా ఉద్యోగులు కుటుంబ ఖర్చులను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తారు. ధరల పెరుగుదల వల్ల వారు ఆర్థిక బడ్జెట్‌ను సమతుల్యం చేయడంలో ఇబ్బందులు పడుతున్నారు. ఉదాహరణకు,

పిల్లల విద్య, ఆరోగ్య ఖర్చులతో పాటు రోజువారీ ఖర్చులను నిర్వహించడం కష్టతరంగా మారింది. మహిళా ఉద్యోగులు ఎక్కువగా గృహ బాధ్యతలను కూడా చూసుకోవాల్సి ఉంటుంది. ధరల పెరుగుదల వల్ల వారు తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఆహారం, ఇతర అవసరాలను సమకూర్చడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఇది వారి మానసిక ఒత్తిడిని పెంచుతోంది.

ఎక్కువ మంది మహిళా ఉద్యోగులు తమ జీతంపైనే కుటుంబాన్ని గడుపుతారు.

తెలంగాణలో ఉద్యోగులు, ముఖ్యంగా మహిళా ఉద్యోగులు ద్రవ్యోల్బణం, కరువు భత్యం జాప్యం, ధరల పెరుగుదల వంటి సమస్యల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు వారి జీవన నాణ్యతను, ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్నాయి. ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుని, ఉద్యోగులకు ఆర్థిక ఊరటనిచ్చే విధంగా విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పెండింగ్ బిల్స్, రిటైర్ అయిన ఉద్యోగుల బెనిఫిట్స్ మంజూరు, పిఆర్సి అమలు చేయడం, మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిట్ ఆఫీసర్స్ మహిళా కార్యదర్శి పి సుధారాణి, టిఎన్జీవోస్ యూనియన్ ఉపాధ్యక్షురాలు

ఎస్. లలిత కుమారి, సహాయ కార్యదర్శి ఎస్ రాధికా రెడ్డి,

కార్యవర్గ సభ్యులు ఎన్.విజయ టీఎన్జీవోస్ మహిళా విభాగం చైర్పర్సన్ జి .మృదుల, కన్వీనర్ బివి.సుబ్బమ్మ,

టీఎస్ యుటిఎఫ్ వైస్ ప్రెసిడెంట్ షమీ , కే.పద్మ, తెలంగాణ పిఆర్టియు మహిళా అధ్యక్షురాలు దిగుమర్తి శిరీష, ఎస్జీపిఏటి ఉపాధ్యక్షురాలు జి.లక్ష్మి సుజాత, టిఎన్జీవోస్ మహిళా విభాగం జి .లక్ష్మి, ఎండి .హసీనా బేగం, టి.రమాదేవి, ఎం.పద్మావతి, ఎస్కే. బీజాన్ బీ, బి.వసంత, ఈ .జ్యోతి, ఎన్ .నాగమణి, ఎం కోమలి ఆర్ సుబ్బలక్ష్మి సిహెచ్ పద్మలత డి అరుణకుమారి పాల్గొన్నారు

## ఏప్రిల్ 25నుండి 27 వరకు ఖమ్మంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర5వ మహాసభలు.

- రాష్ట్ర విద్యారంగ అభివృద్ధికి భవిష్యత్ పోరాటాలకు వేదిక కానున్న ఖమ్మం.
- రాష్ట్ర వ్యాప్తంగా 600మంది ప్రతినిధులు హాజరు, అతిథులుగా ప్రముఖులు హాజరు.
- పలుతీర్మాణాలు చేయనున్న రాష్ట్ర మహాసభలు, విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు
- బహిరంగ సభ, ప్రదర్శన కు ఖమ్మం జిల్లా విద్యార్థిలోకం కదిలి రావాలి: ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్.




సికె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం: భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర5వ మహాసభలు ఈనెల ఏప్రిల్ 25నుండి27వరకు ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో జరుగుతున్నాయని ఈ మహాసభలను ఖమ్మం జిల్లా విద్యార్థిలోకం జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు కోరారు.

సుందరయ్య భవనంలో ఎస్ఎఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, ఖమ్మం జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షుడు డి.వెంకటేష్ లతో జరిగిన విలేఖరుల సమావేశంలో టి.నాగరాజు మాట్లాడారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మంలో 2002 తర్వాత రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న రాష్ట్ర మహాసభలలో 33 జిల్లాల నుండి10రాష్ట్ర యూనివర్శిటీలు,06సెంట్రల్ యూనివర్శిటీలు నుండి 600 మంది విద్యార్థి ప్రతినిధులు 3రోజుల పాటు పాల్గొంటారని తెలిపారు.

మొదటిరోజు 25న ఉదయం 11:00 గంటలకు జడ్పీ సెంటర్ నుండి వేలాది మందితో ప్రదర్శన ప్రారంభం అవుతుందని అనంతరం భక్తరామదాసు కళాక్షేత్రంలో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ సభలో ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షుడు వి.పి.సాను, సినీ నటుడు మాదాల రవి, ఆహ్వాన సంఘం చైర్మన్ మువ్వా శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష్య, కార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి, టి.నాగరాజు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో ఉన్న పెండింగ్ స్కాలర్షిప్స్ ,ఫీజు రీయంబర్స్ గత ఆరేళ్ళ నుండి ఇవ్వడం లేదని తక్షణమే వాటిని విడుదల చేసేలా ప్రభుత్వం పోరాట రూపకల్పన చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ విద్యారంగానికిఇచ్చిన హామీలను అమలు చేయకుండా తాత్సరం చేస్తోందని వాటిగురించి మహాసభలో చర్చిస్తామని తెలిపారు.

దేశంలో నూతన విద్యావిధానం పేరుతో విద్యాకేంద్రీకరణ చేస్తోందని నూతన విద్యావిధానం అమలు చేస్తూ విద్యా విధానాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తుంది దానికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ చేసే పోరాటాలలో విద్యార్థులు అందరూ భాగస్వాములు కావాలని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మొట్టమొదటిసారి ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలకు ప్రాతినిధ్యం ఇస్తోందని ఈ మహాసభలను ఖమ్మం జిల్లా విద్యార్థుల్లోకం మేధావులు విద్యావంతులు విజయవంతం చేసేదాని కోసం సహకరించాలని 25వ తేదీన నిర్వహించే ర్యాలీ బహిరంగ సభలో అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దొంతబోయిన వెంకటేష్, నాయకులు వినోద్, లోకేష్, త్రినాథ్, సుశాంత్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రదాడి ఖండిస్తూ నిరసన ర్యాలీ




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు, జై బాబు జై భీమ్ జై సంవిధాన్, భారత రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో, పహల్గాం కాశ్మీర్ శ్రీనగర్ పర్యాటకులపై ఉగ్రదాడి ఖండిస్తూ నిరసన ర్యాలీ అనంతరం జిల్లా పరిషత్ అంబేద్కర్ సెంటర్ వద్ద కొవ్వొత్తులతో మౌన ప్రదర్శన నిర్వహించారు,ఖమ్మం నగరం స్థానిక 40వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గడ్డికొప్పుల ఆనందరావు, మరియు,41వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అల్ సాద్ ల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక చెరువు బజార్ పార్క్ దగ్గర నుండి, జిల్లా పరిషత్ అంబేద్కర్ సెంటర్ వరకు, శాంతియుతరాలి నిర్వహించినారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం మేయర్ పునకోల్లు నీరజ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు , కాంగ్రెస్ కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల నరేందర్, చామకూరి వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, కాంగ్రెస్ సేవాదళ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్, నగర కాంగ్రెస్ నాయకులు , కాంగ్రెస్ పార్టీ వన్ టౌన్ ఇంచార్జ్ షేక్ ఖాదర్ బాబా నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అబ్బాస్, పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ షేక్ అబ్దుల్ రహిమాన్, మరియు 40 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఆహాద్ , మరియు, 40, 41వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి.......!

- పారదర్శకంగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులు ఎంపిక జరగాలి......
- సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 23,భద్రాచలం అర్హత ఉండి ఇల్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నా లబ్ధిదారులకు వెంటనే పంచాయితీ హౌసింగ్ అధికారులు ముగ్గు పోసి ఇండ్ల నిర్మాణ ప్రక్రియను ప్రారంభించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం స్థానిక చందర్రావు భవనంలో జరిగిన సిపిఐఎం పట్టణ కమిటీ సమావేశానికి మచ్చ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో అట్టహాసంగా స్వయాన ముఖ్యమంత్రి ప్రారంభించినప్పటికీ నేటికీ ఒక ఇంటి నిర్మాణం కూడా ప్రారంభం కాకపోవటం సిగ్గుచేటని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలపై పేరుతో పంచాయితీ అధికారులు ఇప్పటికీ నాలుగైదు సార్లు ఫోటోలు తీసుకొని వెళ్లారు తప్ప ఇండ్లు ఎవరికి వచ్చాయో ఎంతమందికి వచ్చాయో అధికారిక లిస్టులు ఇంతవరకు బయట పెట్టలేదని దీనివల్ల లబ్ధిదారులు ఇల్లు వచ్చిందో లేదో తెలియక గందరగోళ పరిస్థితులలో ఉంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పంచాయితీ హౌసింగ్ మండల పరిషత్ అధికారులు సమన్వయంతో నిజమైన లబ్ధిదారుల వివరాలను బహిర్గతం చేయడంతో పాటు ఖాళీ స్థలం నుండి ఇల్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నా ప్రతి పేదవాడిని ఇందిర మిల్లు మంజూరు చేసి నిర్మాణానికి కావలసిన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అదేవిధంగా యువవికాసం కోసం ఎంతోమంది యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్నారని రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులు ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన యువకులకు రుణాలు మంజూరు చేయాలని మచ్చ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వాటి నుండి ఏ ఒక్క పథకం కూడా సంపూర్ణంగా లబ్ధిదారులకు చేరడం లేదని పేరుకే పత్రికలలో పథకాలు కనిపిస్తున్న ఈ తప్ప అర్హులైన పేదలకు చేరడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. భద్రాచలం పట్టణ వ్యాప్తంగా నెలకొన్న సమస్యలపై పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి స్థానిక సమస్యల సర్వేను నిర్వహిస్తున్నారని సర్వేలో వచ్చిన సమస్యలపై అదేవిధంగా సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందాలని డిమాండ్ చేస్తూ మే 5వ తారీఖున ఆర్డీవో కార్యాలయంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని మచ్చ స్పష్టం చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి నకిరేకంటి నాగరాజు పుస్తెల జ్యోతి కొరడా శ్రీనివాస్ ధనకొండ రాఘవయ్య జీవనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మారుమోగిన కంట మహేశ్వర నామస్మరణం.





- వేద పండితుల మంత్ర ఘోష నడుమ విగ్రహ ప్రతిష్ట.
- కొండవనమాలలో కొలువుతీరిన గౌడ కుల దైవం.
- శ్రీ బాలాజీ స్టేట్ అధినేత వత్సవాయిరవి ఆధ్వర్యంలో ప్రతిష్ట మహొత్సవాలు.
- సంబండ వర్గాలను ఏకం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.
- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- దైవచింతనతో మానసిక ప్రశాంతత.
- శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** కొండ వనమాల గ్రామంలో కొలువైన కొలువైన కంఠమహేశ్వరుడు. వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ గౌడ కులదైవం కొలువుదీరింది.గౌడ కులస్తుల ఆశలు ఆకాంక్షలను అద్దం పడుతూ భవిష్యత్తులో వారి కోరికలను తీర్చే కొంగుబంగారంగా కంఠమహేశ్వర స్వామి కొలువు తీరారు. శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్ల కల సహకారం అయింది. మంత్రాల నడుమ భక్తుల జయ జయ ద్వానాల నడుమ విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం కొండ వనమాల సీతారాంపురం గ్రామంలో బుధవారం శ్రీ కంఠ మహేశ్వర స్వామి సురమాంబ దేవిల విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామ ప్రజలందరూ ఏకువ జామునే పుణ్య స్నానాలు ఆచరించి ఆలయం వద్దకు చేరుకొని ఉదయం 7:54 గంటలకు విగ్రహ ప్రతిష్ట తంతు ముగించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఆలయం వద్ద మహా అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి ఆ గ్రామ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల గ్రామ ప్రజలందరూ విరివిగా హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి సేవలో తరించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

సంబండ వర్గాలను ఏకం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.

వైరా %మీూా% రామాదాసు నాయక్.

సంపండవర్గాలను ఏకం చేసి రాజ్యాధికారాన్ని చేపట్టిన మహా మనిషి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వైరా ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్ కొనియాడారు. ఆనాడే బడుగు బలహీన వర్గాలను ఒక తాటిపైకి తెచ్చి తనకంటూ సొంత సైన్యం ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను చేజిక్కించుకున్నారని తెలిపారు. ఆ కోటనుండే ప్రజల ఆశలు ఆకాంక్షలను నిర్వర్తించే విధంగా ప్రజాపాలన కొనసాగించారన్నారు. అంతేకాకుండా పోరాటస్ఫూర్తినింపారని, దృఢమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆనాడే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిరూపించారని తెలియజేశారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి

దైవచింతనతో మానసిక ప్రశాంతత కలిగిద్దని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ దైవ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ధర్మాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే నాకు జన్మనిచ్చిన గ్రామంలో మా కుల దైవం కంట మహేశ్వర స్వామి సురుమాంబదేవిల ఆలయాన్ని నిర్మించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కార్యాలయపు ఇన్చార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి, కొనిజర్ల మాజీ ఎంపీపీ, గ్రామ పెద్దలు గోసు మధు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్న గౌడ్, గోప నాయకులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్, గుడిద శ్రీనివాసరావు గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, బెల్లంకొండ శరత్ గౌడ్,కుక్కల నాగేశ్వరరావు గౌడ్, గ్రామ గౌడ కుల పెద్దలు వత్సవాయి పుల్లయ్య, పొలగాని సుధాకర్, మరీదు వెంకయ్య, మోతపోతుల వెంకటేశ్వర్లు, మరీదు నాగేశ్వరరావు, పొలగాని లక్ష్మీనారాయణ, బొజ్జగని రమేష్, యాదవ్ సంఘం పెద్దలు, పెద్ద గొల్ల జానబోయిన మల్లయ్య, గోసు సాయిబాబు, బొరిగల పుల్లయ్య, సింగాల కృష్ణ బాలాజీ ఎస్టేట్ కార్యాలయం ఇన్చార్జి పోగుల రవికుమార్, కార్యాలయపు సిబ్బంది మార్కెటింగ్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాద ఉగ్రవాదాన్ని ఖండించండి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్
- ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి సిపిఐ నివాళి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం అర్బన్ :** భారతదేశంలో మతోన్మాద ఉగ్రవాదాన్ని ముక్త కంఠంతో ఖండించాలని సిపిఐ ఖమ్మంజిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం కొత్త బస్టాండ్ సెంటర్ లో జమ్ము కశ్మీర్ రాష్ట్రంలోని అనంతనాగ్ జిల్లాలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి సిపిఐ ఖమ్మంజిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ర్యాలీని ఉద్దేశించి దండి సురేష్ మాట్లాడుతూ ప్రపంచంలో రోజు రోజుకు మత విద్వేషాలు పెరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా మన దేశంలో మత ఉన్మాదం పెట్రేగిపోతుందన్నారు. మతం పేరుతో జరిగే ఏ ఉన్మాదానైనా సరే వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. అది ఇస్లామిక్ ఉగ్రవాదమైనా, హిందూ మతోన్మాదమైనా, క్రిస్టియన్ మారణకాండైనా కమ్యూనిస్టులుగా తాము ఖచ్చితంగా వ్యతిరేకిస్తామన్నారు. సిపిఐ ఏ మతానికి వ్యతిరేకం కాదని మతం పేరుతో జరిగే ఉన్మాదానికి, మూఢత్వానికి వ్యతిరేకమన్నారు. 2019 సంవత్సరంలో పుల్వామాలో జరిగిన దాడికి సంబంధించి ఆధారాలు కనిపెట్టకపోవడం కేంద్ర ప్రభుత్వ చేతకానితనం కనపడుతుందన్నారు. ఆ ఘటనకు సంబంధించి ఇంత వరకు బాధ్యులు ఎవరనేది, సంస్థ ఏది అనేది కూడా తేల్చలేకపోవడం దురదృష్టకరమన్నారు. మతం పేరుతో దేశంలో అమాయకులను చంపుతుంటే వ్యతిరేకించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజకీయాలకు మతాన్ని పులమటం, ఎన్నికల సమయంలో కొన్ని మతాలను ఉద్దేశించి ప్రసంగం చేయడం కారణంగా మత ఉన్మాదం పెరుగుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. పరమత సహనాన్ని పాటించే భారతదేశంలో మతాల పేరుతో ఉన్మాదాలు జరగడం ఏమాత్రం సమాంజసం కాదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి మతోన్మాదులపై చర్యలు తీసుకోవాలన్నారు. బిజెపి నాయకులు, ఎంపిలు, మంత్రులు మతోన్మాదాన్ని రేకెత్తించేలా మాట్లాడటం కూడా నిషేధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాడిలో మరణించిన అమరవీరులకు భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా సమితి తరుపున ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, మిడికంటి వెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, జిల్లా సమితి సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, ఏఐఎస్ఎఫ్ ఖమ్మంజిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు తాటి నిర్మల, మాలకొండయ్య, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కుల పై దాడి చేస్తున్న బిజెపి పట్ల అప్రమత్తంగా ఉండాలి....

- కాంగ్రెస్ గిరిజనులకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి...
- ఖమ్మంలో ఐ టి డి ఏ ను తక్షణమే ఏర్పాటు చేయాలి:
- తండాల్లో సమస్యల పరిష్కారం కోసం ప్రతి తండాకు రూ .25 లక్షలు తక్షణమే విడుదల చేయాలి...
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్ లు డిమాండ్..
- తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ సదస్సులో డిమాండ్..



**సికె న్యూస్ ప్రతినిధి** కూసుమంచి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా గిరిజన హక్కుల పై దాడి చేస్తుందని, ఈ దాడి పట్ల గిరిజన బిడ్డలు అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచిన గిరిజనులకు ఎన్నికల ప్రచార సందర్భంలో చేవెళ్ల లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వీరభద్రం, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్ విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ సదస్సు జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న భూక్య వీరభద్రం, బండి రమేష్ లు మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు గిరిజన ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించాయని, గిరిజన బిడ్డలు తమ హక్కుల కోసం ప్రభుత్వాలను ప్రశ్నిస్తే గిరిజన బిడ్డలను ఎన్ కౌంటర్లు పేరుతో హతమార్చిన సంఘటనలు అనేక ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఖమ్మంలో తక్షణమే ఐటిడిఏ ను ఏర్పాటు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా గిరిజన తండాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.రాష్ట్రంలో గిరిజన సమస్యల పరిష్కారం కోసం,తండాల అభివృద్ధి కోసం ప్రతి తండాకు రూ .25 లక్షల విడుదల చేసి, తండాల అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గిరిజన నిరుద్యోగ యువతీ యువకుల కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, గతంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బంజారా పోడుబాట పాదయాత్ర ఫలితంగా గత ప్రభుత్వం 500 జనాభా దాటిన ప్రతి గిరిజన తండాను గ్రామ పంచాయతీగా గుర్తించిందని, గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పోడు భూముల్లో పోడు చేసుకొని జీవిస్తున్న గిరిజన బిడ్డలకు పోడు హక్కు పత్రాలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వాలు, నేటికీ వాటి ఊసే ఉత్తరం లేదని, ప్రతి సందర్భంలోనూ పోడు పెట్టాలు ఇస్తామని చెప్తున్నారు తప్ప పూర్తి స్థాయిలో అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

తండాలలో చదువుకున్న యువతీ, యువకులు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని దుయ్యబట్టారు. సదస్సు ప్రారంభానికి ముందుగా తెలంగాణ గిరిజన సంఘం సీనియర్ నాయకులు హాళావత్ బాసు నాయక్ తెలంగాణ గిరిజన సంఘం జెండాను ఆవిష్కరించారు. మూడు గన్య నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్యా హరిబాబు,గిరిజన సంఘం సీనియర్ నాయకులు భూక్య కృష్ణ, భూక్యా నాగేశ్వరావు,హాళావత్ నరసింహారావు, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు తోటకూరి రాజశేఖర్, బిక్కసాని గంగాధర్, కెవిపిఎస్ పాలేరు డివిజన్ కార్యదర్శి కొమ్ము శీను, గిరిజన సంఘం నాయకులు వీరు నాయక్, భూక్యా జ్యోతి,

వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిట్టూరి వెంకన్న,తళ్లూరి వెంకటేశ్వరరావు కర్ణబాబు,దారవత్ నాగేశ్వరరావు, పాలేరు డివిజన్ గిరిజన సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్ళముందు బెంగాల్ ఘటన మరువకముందే జమ్మూ కాశ్మీర్ ఘటన

- మేలుకో హిందూ బంధువా..తెలుసుకో నీ భవిత.
- భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి



**సి కే న్యూస్ షాద్ నగర్:ఏప్రిల్ 23:**బెంగాల్ ఘటన మరువకముందే జమ్మూ కాశ్మీర్ ఘటన కళ్ళముందు బెంగాల్ లో కేవలం హిందువులని టార్గెట్ గా మారణహోమం సృష్టిస్తుంటే తనకు ఏమీ తెలియనట్టు అ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత బెనర్జీ చూస్తున్నారు. ఇప్పుడు జమ్మూ కాశ్మీర్ ఉగ్రముకలు కేవలం హిందువులనే టార్గెట్గా చంపడం ఎంతో దురదృష్టం ఇలాంటి టెర్రరిజని రూపుమాపాలి అంటే హిందువులంతా ఐక్యమై హిందూ దేశాని కాపాడుకోవాలి ఈ సెక్యులర్ పార్టీలను నాయకులను తరిమికొట్టాలి.ఇంత పెద్ద సంఘటనలు జరుగుతుంటే కొన్ని మీడియాలు సోషల్ మీడియాలు పనికిరాని సొల్లు చూపిస్తున్నారు, కానీ జమ్ము కాశ్మీర్ సంఘటనలు బెంగాల్ సంఘటనలు అందరికీ తెలిసేలా ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా సోషల్ మీడియాలో చూపించాలని బిజెపి నాయకులు కరేడ్ల నరేందర్ రెడ్డి అన్నారు....

# ఖబర్దార్ పాక్ ఉగ్రవాదులారా

- సైనిక దుస్తుల్లో వచ్చి హత్యలు చేయడం పిరికిపంద చర్య
- పాక్ కుక్కలను ఏరివేసేందుకు భారత్ సిద్ధంగా ఉంది
- భారత ప్రజలు ఐక్యంగా నిలబడి ఉగ్రాన్ని తుడిచిపెట్టాలి
- బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు
- ఉగ్ర దాడికి నిరసనగా ఖమ్మంలో కొవ్వొత్తులతో ర్యాలీ
- పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**సైనిక దుస్తుల్లో వచ్చి ముస్లింలా, కాదా అని నిర్ధారించుకొని మరీ హత్యాకాండకు పాల్పడటం ఉగ్రవాదుల పిరికిపంద చర్యకు నిదర్శనమని బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ధ్వజమెత్తారు. కాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లా పహల్గాంలో విహారానికి వెళ్లిన 26మంది హిందువులను పాకిస్తాన్ ఉగ్రవాదులు పొట్టనపెట్టుకొవడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కొటేశ్వరరావు ఆధ్వర్యంలో నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి మయురి సెంటర్ మీదుగా ట్రాఫిక్ సిగ్నల్ వరకు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించి అక్కడ పాక్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నెల్లూరి కొటేశ్వరావు మాట్లాడుతూ "ఇది యుద్ధం కాదు%ౌ% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు.

"పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,

"ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు.

"ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీ గోంగూర వెంకటేశ్వర్లు , జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, తొడుపునూరి రవీందర్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు టేకుమట్ల వీర గౌడ్, ఓబీసీ మచ్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, బోయిన్పల్లి చంద్రశేఖర్ జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు కందుల కృష్ణ , జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రుద్రగాని మాధవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూకే శ్యామ్ సుందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో అనిచి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి

- పహల్గం ఉగ్రదాడిలో మృతి చెందిన పౌరులకు ఘన నివాళి
- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

**సి కే న్యూస్ షాద్ నగర్:ఏప్రిల్ 23:** ప్రశాంతత వాతావరణంతో పర్యావరణంతో ఆహ్లాదాన్ని పంచే కాశ్మీర్ లోయలోని పహాల్గం ప్రాంతంలో పర్యాటక దేశ పౌరులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా తుపాకులతో దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఉగ్ర దాడిలో మృతి చెందిన దేశ పౌరులకు ఘన నివాళులు అర్పిస్తున్నామని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. పహాల్గం ఉగ్రదాడి ఘటన తీవ్రంగా కలిచి వేసిందని, ఉగ్రదాడిలో 26మంది సామాన్య పౌరులు చనిపోవడం అత్యంత బాధాకరమైన విషాద సంఘటన అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం శాంతితో, ప్రశాంత వాతావరణ%శీ% ఉన్న దేశంలో ఉగ్రవాదులు అశాంతిని నెలకొల్పేందుకు కుట్రలు చేయడం మంచి పరిణామం కాదని, అశాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నిస్తే దేశ పౌరులు ఊరుకునే స్థితిలో లేరని హెచ్చరించారు. దేశంలోని సమస్యాత్మక ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రతను కల్పించాలని అన్నారు.



## ఏఐటెక్నాలజీ ఉపయోగించి భద్రత పెంచాలి..

- ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..
- సామాజికవేత్త నీల రవీందర్



సి కే న్యూస్ షాద్ నగర్:ఏప్రిల్ 23:జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక ప్రాంతమైన పహల్‌గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో అనేక మంది టూరిస్టులు మరణించడం జరిగిందని సామాజికవేత్త నీల రవీందర్ ఒక ప్రకటనలో ఈ ఉగ్రదాడిని ఖండిస్తున్నామన్నారు. కాల్పుల్లో మరణించడం మరియు గాయపడిన సంఘటన చాలా బాధాకరమైనది, ఖండించదగినది మరియు ఆందోళనకరమైనది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ. ప్రభుత్వం ఈ ఘటనను అత్యంత సీరియస్‌గా తీసుకుని కఠిన చర్యలు తీసుకొని నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు..

## గో సంరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

- శ్రీకృష్ణ గోశాల గోవులకు ఒక లారీ వరిగడ్డి దానం
- మండల్ ఫరుఖ్ నగర్ పులిచెర్ల కుంట తండా వాచ్య నాయక్ తండా లకు చెందిన నరేష్ నాయక్. విజయ్ రమేష్



సి కే న్యూస్ షాద్ నగర్:ఏప్రిల్ 23:రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలోనీ శ్రీకృష్ణ గోశాలలో గోవులకు సంరక్షణ కోసం ఈ రోజు ఒక లారీ వరిగడ్డి గడ్డి, దానం చేయడం జరిగింది.మరియు వీరు ప్రతి సంవత్సరం గడ్డి ఇవ్వడం జరుగుతుంది అన్నారు. మాజీ 6వ వార్డు కౌన్సిలర్ లతా శ్రీ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో అదేవిధంగా గో రక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. నా వంతుగా ఎల్లప్పుడూ దేవాలయం కు సహాయ సహకారాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సింగపాగ లక్ష్మయ్య మాజీ వార్డు సభ్యులు మరియు దేవాలయ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం రైతుల చుట్టం సదస్సు, ఎమ్మార్వో శ్రీకాంత్

- ముఖ్య అతిథి మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్




ఏప్రిల్ 23 (సి కే న్యూస్)చేగుంట :తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో భూ సమస్యలకు సత్వర పరిష్కారం

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి,చట్టం ద్వారా భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని, ఇకనుంచి రైతులకు భూములకు సంబంధించిన ఇబ్బందులు ఉండవని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. జిల్లాలోని ప్రతి మండలాల్లో భూభారతి నూతన చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన భూభారతి చట్టం 2025 ద్వారా రైతులకు ఉచిత న్యాయ సేవలు, అందుబాటులో ఉన్నాయని, తమ సమస్యను దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని, వివిధ స్థాయిలో నిర్ణీత సమయాలలో దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. త్వరలో గ్రామసభలు నిర్వహించి రైతుల నుండి తమ సమస్యలు, విజ్ఞప్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించి తద్వారా క్షేత్రస్థాయిలో నూతన రికార్డుల నిర్వహణకు సులభతర చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ హైమావతి, చేగుంట మండల్ ఎమ్మార్వో శ్రీకాంత్, మండల్ సీనియర్ సూపర్వైజర్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, శోభారాణి, మాధవి,
ఏపిఎం, నరసమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు, నవీన్, వివిధ పార్టీల నాయకులు, వ్యవసాయ అధికారులు ప్రజలు పాల్గొన్నారు

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వం..

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- తిరుమలాయపాలెం మండలంలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -23:అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో రూ. 1.30 కోట్ల ప్లాన్ నిధులతో గ్రామం కిరువైపుల 1.5 కి.మీ. మేర నిర్మించే సైడ్ డ్రెయిన్ల పనులకు శంఖుస్థాపన, ఏలువారిగూడెం గ్రామంలో రూ. 20 లక్షల ఎంఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామన్నారు. ఉగాది నుండి దేశంలో ఎక్కడా లేనివిధంగా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నట్లు, ప్రతి పేదవారు కడుపునిండా భోజనం చేస్తున్నారన్నారు.
భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమల్లోకి తెస్తున్నట్లు, పైలట్ ప్రాజెక్ట్ గా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం వచ్చిందని మంత్రి అన్నారు. ధరణి చట్టంతో అభద్రతకు లోనయిన ప్రజలకు భూ భారతి చట్టంతో భద్రత కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి అన్నారు.
ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపిడివో సిలార్ సాహెబ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమం

ఏప్రిల్ 23 (సి కే న్యూస్ )చేగుంట
రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు చేగుంట రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమం పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ బొజ్జా మరియూ తూప్రాన్ %=ఖా%, మండల %వీ=హా% శ్రీకాంత్, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ
భూ భారతి కీలక అంశాలు
ఆర్ ఓ ఆర్ లో తప్పుల సవరణ
వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మరియు మ్యుటేషన్
సాదా బై నామాల క్రమబద్ధీకరణ అప్పీల్ వ్యవస్థ భూధార్ కార్డ్
భూభారతి చట్టము ఏ భూములకు వర్తిస్తుంది ఇంటి స్థలాల హక్కుల రికార్డు
పైన తెలిపిన మొదలైన అంశాల గురించి రైతులకు వివరించడం జరుగుతుంది.



ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు %వీ%. శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, మొజామిల్, ట్రెజరర్ బల్ రెడ్డి అధ్యక్షులు, పిసర్మెన్ సోమ వెంకట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ సీనియర్ నాయకులు పుర ఆగం మండల గ్రామ రైతులు ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు

## సైనిక దుస్తుల్లో వచ్చి హత్యలు చేయడం పిరికిపంద చర్య.

**బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సంఘం గ్రామం.**



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 23. సైనిక దుస్తుల్లో వచ్చి ముస్లింలా, కాదా అని నిర్ధారించుకొని మరీ హత్యాకాండకు పాల్పడటం ఉగ్రవాదుల పిరికిపంద చర్యకు అని ధ్వజమెత్తారు. బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజు సంఘం గ్రామం. మీడియాతో మాట్లాడుతూ "ఇది యుద్ధం కాదు%ళొ% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు.
"పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,
"ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు.
"ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణులకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి" అని మీడియాతో అన్నారు.

## షాద్ నగర్ హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




సి కే న్యూస్ షాద్ నగర్ : ఏప్రిల్ 23 :జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో హిందు టూరిస్ట్ ల పైన ఉగ్రదాడిని ఖండిస్తూ హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జమ్మూ కాశ్మీర్ లో జరిగిన దాడిలో 28 మంది అమాయకులు చంపబడ్డారు. ఇంకా 20 మంది తీవ్రం గా గాయపడ్డారు, అక్కడకి వచ్చిన యాత్రికుల నుదుటన బొట్టు మరియు వారి పేర్లు నిర్ధారణ చేసుకొని హిందువులే లక్ష్యం గా ఈ దాడి చేయడం అనేది అంత్యంత హేయమైన చర్య దీనికి నిరసనగా గురువారం ఉదయం 9:30 ని లకు కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి ర్యాలీ మరియు దిష్టిబొమ్మ దహనం ఎం.ఆర్.ఓ ఆఫీస్ లో మెమోరాండం ఇవ్వడం జరుగుతుంది కావున హిందూ సమాజం పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం. ఇట్లు హిందూ ఐక్య వేదిక షాద్ నగర్

## పహాల్గాం ఘటన అత్యంత బాధాకరం


- ఉగ్రవాద సంస్థలను ఏరివేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టాలి
- తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మానపాటి ప్రదీప్ కుమార్



సి కే న్యూస్ షాద్ నగర్:ఏప్రిల్ 23:పహాల్గాం ఘటన అత్యంత బాధాకరం అని మానపాటి ప్రదీప్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.తాను మాట్లాడుతూ... భారత పర్యటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి సుమారు 30 మంది వరకు చంపివేయడం ఉగ్రవాదుల దుశ్చర్య క్షమించరాన్ని నేరమని మానపాటి ప్రదీప్ కుమార్ తెలిపారు. కాశ్మీర్‌లో ఉగ్రవాద సంస్థలను ఏరివేసేందుకు కేంద్రం కృషి చేయాలని సూచించారు. భారతదేశంలో మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఈ ఘటనను ఉగ్రవాదులు కుట్రలు పన్నా రని అనుమానం వ్యక్తం చేశారు. భారతదేశంలో అన్ని మతాలవారు కలిసిమెలిసి ఉండడం జీర్ణించుకోలేక దేశంలో మతకల్లోలం సృష్టించేందుకు కొందరు విదేశీయులు కుట్ర పన్నారని వారిని కేంద్ర ప్రభుత్వం విడిచిపెట్టకూడదని కోరారు. భారతదేశంలో ప్రతి పౌరుడు దేశానికి ఇలాంటి సమయంలో అండగా నిలబడతాడని తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలతో తమ ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీయలేరని పేర్కొన్నారు. పర్యటకులను హత్య చేయడం భాధకరం దీనిని కేంద్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోకూడదని ఉగ్రవాదులను అంతమొందించాలని మానపాటి ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. ఎవరిని కుట్రలు పన్నినా భారత్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదని మతాల మధ్య చిచ్చు పెట్టలేరని హెచ్చరించారు. దేశం లోని ప్రతి పౌరుడు అండగా నిలబడి ఐకమత్యంతో ఉండి ఉగ్రవాదులను దేశం నుండి తరిమికొట్టే వరకు వెనకడుగు వేయకూడదని పిలుపునిచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు...

## శ్రీ సీతారాముల కళ్యాణ మహొత్సవానికి మీ సహకారం చాలా గొప్పది

నోబుల్ పార్క్ కాలనీవాసులకు ధన్యవాదాలు తెలిపిన కమిటీ



సి కే న్యూస్ : షాద్నగర్ మున్సిపాలిటీ రెండో వార్డు ఆఫీసర్స్ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి ఏట జరుగుతున్న శ్రీరామనవమి రోజున శ్రీ సీతారాముల కళ్యాణ మహొత్సవానికి నోబుల్ పార్క్ కాలనీవాసులు తమవంతు సహకారం చేస్తున్నారు వారందరికీ ఆ రామయ్య సీతమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ఈ సందర్భంగా నోబెల్ పార్క్ కాలనీ పెద్దలు మల్లికార్జున గౌడ్ మరియు భగవాన్దాస్ గార్లకు ఆలయ అభివృద్ధి కమిటీ వారు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు మాట్లాడుతూ రాముని సేవలో పాల్గొనడం తమ జన్మ సుకృతం అని ఇటువంటి మహొత్సవ కార్యక్రమంలో మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు.